AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 290 | ఆదివారం 30, జూన్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## కాంగ్రెస్ సీనియర్ నేత డిఎస్ కన్నుమూత

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
నిజామాబాద్‌కు భౌతిక కాయం తరలింపు
నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

వార్త 2లో

## ఆదిలాబాద్ మాజీ ఎంపి రామేశ్ రాథోడ్ మృతి

ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృత్యువాత
సంతాపం తెలిపిన సిఎం రేవంత్, కేంద్రమంత్రులు, బిజెపి నేతలు



వార్త 2లో



## హెరిటేజ్ సిటీగా
# వరంగల్ అభివృద్ధి

- వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు
- వరంగల్ పర్యటనలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

వార్త 2లో

వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. హైవేలను అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు.





## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
# నిర్మాణం వ్యయం పెంపు

- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులపై సిఎం ఆగ్రహం
- మౌఖిక ఆదేశాలతో ఎలా పెంచుతారని రేవంత్ ప్రశ్న
- గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం

వివరాలు 4లో..



## డిఎస్ మృతికి కెసిఆర్ సంతాపం

వార్త 2లో



## బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వండి

జెడియూ సమావేశంలో నేతల డిమాండ్

వార్త 2లో

## విజయవాడ-జగదల్‌పూర్
# హైవేలో మార్పులు

### రహదారుల నిర్మాణానికి పలు ప్రతిపాదనలు: తుమ్మల



ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రహదారుల నిర్మాణంలో కేంద్రానికి పలు ప్రతిపాదనలు పెట్టినట్లు చెప్పారు. 'ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తునందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరాం. ఖమ్మం చుట్టూ రింగ్‌రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశాం. గత ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేక రింగ్‌రోడ్డును పక్కన పెట్టేసింది. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం వరకు.. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకి ప్రతిపాదనలు పంపించాం' అని మంత్రి తెలిపారు. కోదాడ-ఖమ్మం మధ్య రూ.1.039 కోట్లతో నిర్మించిన 32 కి.మీ రహదారి ఆగస్టు 30 కల్లా అందుబాటులోకి వస్తుందన్నారు. ఖమ్మం-కొరివి మధ్య రూ.445 కోట్లతో 37 కి.మీ రహదారి నిర్మాణానికి గతంలోనే అనుమతులిచ్చామని తెలిపారు. దీని నిర్మాణానికి మరో రెండేళ్లు పడుతుందని వెల్లడించారు.



వార్త 2లో

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం



వార్త 2లో

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

## నేడు నిజామాబాద్‌లో డిఎస్ అంత్యక్రియలు

### హాజరు కానున్న సిఎం రేవంత్, మంత్రులు

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలకు ఆదివారం సిఎం రేవంత్ సహా కాంగ్రెస్ ప్రముఖులు హాజరు కానున్నారు. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అయితే కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థీవదేహంపై పార్టీ కండువా, జెండా కప్పి కాంగ్రెస్ నేతలు గౌరవించారు. డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని ఆయన స్నేహితులు చెబుతున్నారు.కాగా.. డీఎస్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం నిజామా బాద్‌లో డీ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని సొంత స్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు డీఎస్ పెద్ద కుమారుడు, నిజామాబాద్ మాజీ మేయ ర్ సంజయ్ తెలిపారు. డీఎస్ అంత్యక్రియల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. నిజామా బాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.



# కాంగ్రెస్ సీనియర్ నేత డిఎస్ కన్నుమూత

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

### నిజామాబాద్‌కు భౌతిక కాయం తరలింపు

### నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్.. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు తుదిశ్వాస విడిచారు.దీంతో బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి భౌతికకాయాన్ని తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నిజామాబాద్ పట్టణానికి తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సొంత నియోజకవర్గమైన ఇందూరు పట్టణంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులు కూడా వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం డీఎస్ భౌతిక కాయాన్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్‌కు తరలించున్నారు. డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నేత కెటిఆర్, తదితరులు డిఎస్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు.

# ఆదిలాబాద్ మాజీ ఎంపి రమేశ్ రాథోడ్ మృతి

### ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృత్యువాత

### సంతాపం తెలిపిన సిఎం రేవంత్, కేంద్రమంత్రులు, బిజెపి నేతలు

**ఆదిలాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్(59) కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకువస్తుండగా.. మార్గమధ్యంలో ఇచ్చోడ వద్ద తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని ఉట్నూర్‌కు తరలించారు. రమేష్ రాథోడ్ మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. తెదేపా తరఫున 1999లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా రమేష్ రాథోడ్ ఎన్నికయ్యారు. 2009లో ఆ పార్టీ నుంచి ఆదిలాబాద్ ఎంపీగా గెలుపొందారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెదేపా నుంచి భారాసలో చేరారు. అనంతర పరిణామాల్లో కాంగ్రెస్‌లో చేరి 2019లో ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత భాజపాలోకి వెళ్లారు. ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. శనివారం ఉదయం ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆయన మరణించారు. శుక్రవారం రాత్రి రమేష్ రాథోడ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. అయితే శనివారం ఉదయం మెరుగైన వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఆ క్రమంలో ఆయన మృతి చెందారు. ఖానాపూర్ ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గానే కాకుండా లోక్‌సభ సభ్యుడిగా రమేష్ రాథోడ్ పని చేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో రమేశ్ రాథోడ్ కీలక నేతగా పని చేశారు. ఆయన స్వస్థలం నార్నూర్ మండలం తాడిహాత్నూర్. రాతోడ్ మృతికి సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన మృతి తెలంగాణకు తీరని లోటని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయ నేత అని అన్నారు. మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకుడు రమేశ్ రాథోడ్ మృతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. రమేశ్ రాథోడ్ బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ చాలా ఉత్సాహంగా పార్టీకోసం కష్టపడ్డారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. జడ్పీటీసీగా ప్రస్థానం ప్రారంభించి.. జడ్పీచైర్మన్ గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిరంతరం ప్రజలతో గడపడానికే ఇష్టపడే వారన్నారు. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడే.. రమేశ్ రాథోడ్ ఇకలేడనే వార్త బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మిృథి పార్టీకి తీరని లోటని బిజెపి ఎంపి లక్ష్మణ్, మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది దిగ్భ్రాంతి కలిగించే విషయమని అన్నారు.

# డిఎస్ మృతికి కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి డి శ్రీనివాస్ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు శనివారం తెల్లవారుజామున 3 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 2004, 2009లో మంత్రిగా సేవలందించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. ఆయన పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నసమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అంతా ఆయనను డీఎస్ అని పిలిచేవారు. ప్రస్తుతం ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంట్లోనే ఉంచారు. సాయంత్రం నిజామాబాద్ ప్రగతినగర్‌లోని ఆయన నివాసానికి పార్థీవదేహాన్ని తరలించనున్నారు. డీఎస్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.

# బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వండి

**పట్నా, అక్షిత ప్రతినిధి :**

ఏపీలో అత్యధిక ఎంపీ సీట్లు సాధించిన టీడీపీ, ఇటు బిహార్‌లో గణనీయ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీయూ సాయంతో మూడోసారి ఎన్డీయే పగ్గాలు చేపట్టింది. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రధాని మోదీ ముందు పెద్ద కోరికలే కోరే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. వీటిని నిజం చేస్తూ నితీశ్ కుమార్.. మోదీ ముందు భారీ డిమాండ్ ఉంచారు. అదే ప్రత్యేక హోదా. ఏపీలాగే ఎన్నో ఏళ్ల నుంచి బిహార్ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అడుగుతోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా ఉన్నామని భావిస్తున్న జేడీయూ ఇదే అదనుగా భావిస్తూ ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తోంది. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది. హోదా లేకుంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. తీర్మానంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతోపాటు ఈ మధ్యే రిజర్వేషన్లను 65 శాతానికి పెంచిన కోటాను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయ పరిశీలన, రక్షణ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ కోటాను చేర్చాలని జేడీయూ ప్రతిపాదించింది. అలాగే ఈ కోటాను నిరంతరాయంగా అమలు చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. ఇదే సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం సంజయ్ ఝాను నియమించారు. నితీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కోర్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో రెండు ముఖ్యమైన ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అవి ఒకటి సంజయ్ ఝా నియామకం. రెండు జేడీయూ.. ఎన్డీయే కూటమిలోనే కొనసాగడం. ఈ నిర్ణయాలకు సభ్యులు ఆమోదం తెలిపారు.

# రాజకీయాలకు అతీతమైన వ్యక్తి డిఎస్







### భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన వెంకయ్య

### కాంగ్రెస్ కండువా కప్పి నివాళి అర్పించిన మంత్రులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

డీఎస్ రాజకీయాలకు అతీతమైన వ్యక్తి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. డీఎస్ పార్థివ దేహానికి ఆయన నివాళి అర్పించారు. మిత్రులు డి. శ్రీనివాస్ మృతి చెందారని తెలిసి చాలా బాధపడ్డానన్నారు. ఎంతో అనుభవం ఉన్న నాయకుడిని ప్రజలు కోల్పోయారననారు. ఆనాటి రాజకీయ నేతల్లో మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి డీఎస్ అని అన్నారు. ఏ మాత్రం గర్వం లేకుండా అందర్నీ కలుపుకుపోయేవారన్నారు. డీఎస్ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న వెంకయ్యనాయుడు.. డీఎస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రస్తుతం ఆయన భౌతికకాయాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంట్లో ఉంచారు. ప్రస్తుతం ఆయనను చూసేందుకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తరలివస్తున్నారు. సాయంత్రం ఆయన భౌతికకాయాన్ని నిజామాబాద్‌లోని ప్రగతినగర్‌లోని ఆయన నివాసానికి తరలించనున్నట్లు సమాచారం. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అయితే.. డి.శ్రీనివాస్ మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. టీపీసీసీ తరుపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు. డీఎస్ పార్థివదేహంపైన కాంగ్రెస్ పార్టీ జెండా కప్పిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులు నివాళులు అర్పించారు. నిజామాబాద్ కు డీఎస్ పార్థివదేహం తరలించనున్నట్లు సమాచారం. శ్రీనివాస్ 1948 సెప్టెంబర్ 27న నిజామాబాద్ జిల్లాలో జన్మించాడు. నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున రంగంలోకి దిగి నిజామాబాద్ అర్బన్ నుంచి తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తర్వాత 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచి.. 1998లో ఉమ్మడి ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. డీఎస్ అంత్యక్రియలు రేపు నిజామాబాద్‌లో అధికారిక లాంఛనాలతో జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు జారీ చేశారు. డీఎస్ పార్థివ దేహాన్ని ఇవాళ సాయంత్రం నిజామాబాద్ లోని స్వగ్రామానికి తరలించనున్నారు. అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని స్థలంలో అంత్యక్రియలు చేయనున్నారు.

# హెరిటేజ్ సిటీగా వరంగల్ అభివృద్ధి

### వెంటనే ప్రణాళికలు సిద్దం చేయండి

### ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు

### వరంగల్ పర్యటనలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. హైవేలను అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్కును అనుసంధానించాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో భాగంగా భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన.. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు సీఎస్ శాంతికుమారి,డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

### నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన 'ధూం ధాం'లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గజ్జె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. 'మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా డప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం



# కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

### 12 వరకు జ్యుడిషియల్ కస్టడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీకి, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్టైంది. కేజ్రీవాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

# వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ పక్రియ

### జులై 4 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ : టీజీపీఎస్సీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ పక్రియకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. జులై 4 నుంచి 8వ తేదీ వరకు టీజీపీఎస్సీ కార్యాలయంలో ఎంపిక చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి 8 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పక్రియ ప్రారంభమవుతుందన్నారు. జులై 3వ తేదీ నుంచి ఆప్షన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. గతేడాది జులై నెలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో నిర్వహించారు. క్లాస్–ఏలో 170, క్లాస్–బీలో 15 ఉద్యోగాలకు 1,172 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్లాస్–ఏ ఉద్యోగాలకు ఉదయం పేపర్–1 పరీక్షకు 835 మంది హాజరయ్యారు. పేపర్–2ను 810 మంది రాశారు. క్లాస్–బీ ఉద్యోగాల నియామక పరీక్షకు 103 మంది హాజరయ్యారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి. సింగరేణికి నేరుగా కేటాయించాలి - సిపిఎం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

బొగ్గు గనుల వేలం పాట ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందుధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని అన్నారు.సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్వహించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థఅన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలికానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని విమర్శించారు.ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించిందని ఆరోపించారు.మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించటం అన్యాయమన్నారు. పైగా సింగరేణిని ప్రయివేటీకరించబోమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బొగ్గు బ్లాకులన్నీ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముందని ప్రశ్నించారు.క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరచి మూతపడే వైపు మోడీ ప్రభుత్వం నెట్టుతున్నదని విమర్శించారు. తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు కదలాలని కోరారు.నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (నగదీకరణ) పేరుతో దేశంలో 6 లక్షల కోట్ల విలువైన ఆస్థులను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అందులో భాగంగానే రు.28,747 కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. గత పదేండ్లలో మోడీ ప్రభుత్వం సుమారు 200 బొగ్గు బావులను ప్రయివేటు సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు. దీని ఫలితమే ఇప్పుడు జరుగుతున్న వేలంఅన్నారు. దేశవ్యాపితంగా 10వ విడతలో 61 బొగ్గు బావులను వేలం వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి 8 మంది శాసనసభ్యులు, కాంగ్రెస్ నుండి 8మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ నుంచి ఎన్నికై బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉండి కూడా సింగరేణిని దివాళాతీయించేవిధంగా బీజేపీ నాయకత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, మరో 26 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పిస్తుందన్నారు. రికార్డు స్థాయిలో తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్నదని అన్నారు.గత పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్ రూపంలో రు. 49,666 కోట్లు చెల్లించిందని,ఇందులో కేంద్రానికి రు.26 వేల కోట్లు, చెల్లించగా, రాష్ట్రానికి రు.23 వేల కోట్లు చెల్లించిందని,ఒకవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మరోవైపు ప్రభుత్వాలకు ఆదాయపు వనరుగా ఉందన్నారు. సింగరేణి రు.35 వేల కోట్ల టర్నోవర్తో లాభాల బాటలో నడుస్తున్నదని,యేటా రెండు నుండి మూడువేల కోట్ల రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న బొగ్గు పావులను ప్రైవేటుపరం చేయడంలో అందరిమేంటని ప్రశ్నించారు.మోడీ ప్రభుత్వం కోల్మైన్స్ చట్టాన్ని, మినరల్స్. మైనింగ్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ చట్టాలకు సవరణలుప్రైవేటు సంస్థలకు అనుగుణంగాచేసిందన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు.అడుగంటుతున్నాయిని . కొత్త బ్లాకుల్లో తవ్వకాలు ప్రారంభించాలన్నారు.కాని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నదని తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.వేలం పాట ప్రారంభం కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.ఇది వేలంపాట ప్రక్రియను ఆమోదించడమే కదాఅని ప్రశ్నించారు. గతంలో ప్రయివేటు సంస్థలకు అప్పగించిన మరో రెండు బ్లాకుల్లో ఇప్పటికీ తవ్వకాలు ప్రారంభం కాలేదని అందువల్ల శ్రావణపల్లి బ్లాకుతో పాటు, ఆ రెండు బ్లాకులను కూడా తక్షణం సింగరేణికే అప్పగించాలని ప్రభుత్వం ఎత్తిస్తుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకుని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.ఇందుకనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవాలని కోరారు.కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.కేవలం విజ్ఞప్తులతో సరిపెట్టవద్దు. సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను సమాయత్తం చేయాలని సీపీఐ (ఎం) డిమాండ్ చేస్తున్నదని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి ఇవ్వటంజరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపిజిల్లా కమిటీ సభ్యులు జిల్లా పెల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకనబోయిన శేఖర్, వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, మేకన బోయిన సైదమ్మ, పులుసు సత్యం, పల్లె వెంకట్ రెడ్డి, చిన్నపంగా నరసయ్య, ఎల్గూరి గోవింద్ బెల్లంకొండ సత్యనారాయణ,ప్రజా పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయం అభివృద్ధికి కృషి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ భద్రకాళీ అమ్మ వారి ఆలయ అభివృద్ధికి ముప్పై కోట్ల తో ప్రణాళికమాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం.దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు భద్రకాళి ఆలయంలో పూజలు అభివృద్ధిపై అర్చకులతో చర్చించిన కమిషనర్రూ. 30 కోట్లతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని దేవాదాయ, ధర్మాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు వెల్లడించారు. శనివారం ఉదయం వరంగల్ లోని భద్రకాళి ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు కమిషనర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదమంత్రోత్సారాణాల మధ్య ఆశీర్వచనలు ఇచ్చారు. కమిషనర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కమిషనర్ కు ప్రసాదం అందజేశారు. అనంతరం దేవాలయం అభివృద్ధిపై కమిషనర్ అర్చకులతో చర్చించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అర్చకులు, ఆలయ అధికారులు కమిషనర్ ను కోరారు. ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ 30 కోట్ల నిధులతో భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం ఆలయం పక్కన ఉన్న భూమిని పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాలు శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జే రాములు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కిరణ్మయి, దేవాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ బూముల బాధితులను అడ్డుకున్న పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారని సమాచారంతో అబ్బాడి రవీందర్ రెడ్డి వెల్లంపల్లి , లక్కం వేణుగోపాల్ వెల్లంపల్లి,గంట సమ్మిరెడ్డి, నల్లెల్ల సతీష్ కుమార్ అనే రైతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

# డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పోలీస్ కమిషనర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఈ రోజు ఉదయం పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న పోలీస్ డిజిపి రవి గుప్తాకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వాగతం పలికి పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం డీజిపి కి సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. డిజిపిని కల్సిన వారిలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన పలు కార్యక్రమాలు ప్రారంభం,పరిశీలన









**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పర్యటనలో బాగంగా వరంగల్ టెక్స్టైల్ పార్కులో వన మహోత్సవం లోగోను ఆవిష్కరించి, మొక్కలు నాటి, వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ మంత్రి కొండా సురేఖ,సీతక్క. దామోదర్ రాజనర్సింహ,శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యేలు ప్రకాష్ రెడ్డి,నాగరాజు, శ్రీహరి, మేయర్ సుధారాణి అదికారులు పాల్గొన్నారు, అనంతరం వరంగల్ సెంట్రల్ జైలు ప్రాంగణం లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చేరుకున్న ముఖ్యమంత్రి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి,జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,కమిషనర్,అశ్విని తానాజీ వాకడె లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించి అక్కడే ముఖ్య మంత్రి తో పాటు మంత్రులు ఇతర అదికారులు భోజనం చేసారు.అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నాళాలు,అభివృద్ధి,భద్రకాళీ మూడ వీధుల నిర్మాణం తో పాటు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మహిళలే స్కూల్ యూనఫార్మ్ తయారు చేసి అందించే విధంగా కార్యక్రమం చేపట్టారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన రివ్యూ నిర్వహించారు.

# ముఖ్యమంత్రి కార్పొరేట్ హాస్పటల్ ను ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటి? డివైఎఫ్ఐ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ ప్రభుత్వ హాస్పటల్ ను అభివృద్ధి చేయాల్సింది పోయి కార్పొరేట్ హాస్పిటల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి, తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ కుమార్ పల్లి లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వ హాస్పటల్ పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాల్సింది పోయి ప్రైవేటు కార్పొరేట్ హాస్పటల్లో వైద్య వ్యాపారాన్ని పెంచి పోషించే విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో హాస్పటల్లో ప్రారంభించడం అంటే ప్రభుత్వ వైద్యశాలలను విస్మరించినట్టు అవుతుందని, ప్రైవేటు హాస్పటల్లో దోపిడీ ఇంకా పెరిగిపోతుందని, ఇప్పటికే వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యశాలల పట్ల ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం, మళ్లీ వారిని ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి హాస్పిటల్ ను ప్రారంభించడం అంటే కార్పొరేట్ హాస్పిటల్ యజమాన్యాలు దోపిడీలో రెచ్చిపోతారని, ప్రజా పాలన అంటూ చెప్పుకునే ప్రభుత్వం ప్రజల సౌకర్యాల గురించి ఆలోచించాల్సింది పోయి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే కార్పొరేట్ హాస్పిటల్ లను ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి ప్రారంభించే మెడికవర్ హాస్పిటల్ ఏమైనా పేదలకు ఉచితం వైద్యం అందిస్తుందని, దానికోసం అంత సమయం వెచ్చించాల్సిన అవసరం ఏముందని, అదే సమయం ప్రజల కోసం కేటాయిస్తే ప్రజా సమస్యలైనా తెలిసేది అని అన్నారు. ప్రభుత్వ హాస్పటల్ ను ప్రోత్సహించి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య వ్యాపారం పట్ల దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు అనిల్ ,రవితేజ, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ప్రవచన కర్త గరికపాటి నర్సింహ రావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తన వాగ్వైభవంతో నవ్వులను పండించడమే కాదు, ఆలోచనలను రగిలించే సంస్కరణ రణ పండితుడు, మహా సహస్రావధాని, ప్రవచన కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావుచే కర్మ సిద్ధాంతం పై ఆధ్యాత్మిక ప్రవచనాలుకార్యక్రమం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు జూలై 3 వ తేది బుధవారం నాడు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు బొమ్మిడి అశోక్ తెలిపారు. శనివారం నాడు రవిమహల్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వేత్తలు, పట్టణ ప్రముఖులు, సాహిత్య అభిలాషులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రవచన కార్యక్రమానికి సమయపాలన పాటించాలని, కార్యక్రమం కచ్చితంగా జూలై 3 వ తేదిన సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న సన్నిధి అరణ్య డెవలపర్స్ ఐలాపురం, వి కేర్ హాస్పిటల్ మరియు గ్లోబల్ కంటి ఆసుపత్రులు మరియు ఫంక్షన్ హాల్ సౌకర్యం కల్పించిన కర్నాటి రవి కుమార్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తూముల ప్రవీణ్, నూకల శైలేందర్, బొడ్డు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) వరంగల్ హనుమకొండ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుల పార్టీ నిర్మాణ శిక్షణ తరగతులు వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన వరంగల్లోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఓట్లు సీట్లు అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలని కోరారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజం తోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆ దిశలో కార్మిక కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కుల మత ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంతవరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి ఉమ్మడి జిల్లా నాయకులు గోనె కుమారస్వామి కుసుంబ బాబూరావు నాగెల్లి కొమరయ్య నీల రవీందర్ కర్ర రాజిరెడ్డి వంగల రాగసుధ మాస్ సావిత్రి కన్నం వెంకన్న సుంచు జగదీశ్వర్ సింగతి మల్లికార్జున్ ఎమ్మెస్ రావు కందికొండ కుమార్ స్వామి ఎండి ఇస్మాయిల్ కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం ఎల్లబోయిన రాజు జన్ను రమేష్ మాలి ప్రభాకర్ ఎగ్గెని మల్లికార్జున్ చీపురు ఓదెలు మంద భద్రయ్య వరికల కిషన్ బత్తిని కుమారస్వామి దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రమాద బాధితులకు ప్రాణ దానం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సేవా స్వచ్ఛంద సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ ఎంజియం రక్తనిది కేంద్రంలో స్వచ్ఛందంగా 55 వసారి తాను రక్తదానం చేశానన్నారు.ఈ సందర్భంగా రక్త దాత మాట్లాడుతూ రక్తదానం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు రక్తం అందక చనిపోతున్నారని మానవత దృక్పథంతో సామాజిక బాధ్యతగా రక్త దానం చేస్తున్నాననీ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని .ఈసందర్భంగా ఎంజియం రక్త నిది కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి ఎంజియం ఆర్ఎంవో డాక్టర్ అప్పాల ప్రసాద్ రక్తదాత ఉషాభాస్కర్ కి ప్రశంసా పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రక్త నిది కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# తూకం కిందికి సిరిసిల్ల మరమగ్గాలు!



దశాబ్దాలు గడుస్తున్నాయే గానీ నేతన్నల దశ మాత్రం మారడం లేదు. వారి బతుకు వాకిట్లోకి తొంగిచూస్తే ఎన్నో దైన్యపు చూపులు కనిపిస్తున్నాయి. చితికిన బతుకు చిత్రాలు దర్శనమిస్తున్నాయి. నేతన్నల కుటుంబాల ముఖాల్లో ఇంకిపోయిన కన్నీటి చారల విషాద ఛాయలు కనిపిస్తున్నాయి. స్థూలంగా చెప్పాలంటే కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల ముఖచిత్రం ప్రస్తుతం బోసిపోయింది. సిరిసిల్లలోనే ఎందుకిలా? అనే ప్రశ్నలు అందరి మెదళ్లను మళ్లీ తొలిచేస్తున్నాయి. ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలంటే.. ఒక్కసారి 1997-2001ల మధ్యకాలంలోకి వెళ్లాలి. అప్పుడుగాని సిరిసిల్ల నేతన్నల జీవితాలు, వారి కుటుంబాల్లో విషాద గీతికల మరణ మృదంగాలు అర్థం కావు. విద్యుత్ సబ్సిడీ ద్వారా ఎంతో ప్రయోజనం పొందిన సిరిసిల్ల మరమగ్గానికి 10 హెచ్‌పీల నిబంధన గొడ్డలిపెట్టులా మారింది. ఈ నిబంధన కారణంగా పరిశ్రమ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. అంతేకాకుండా యజమానులు పాత ఉత్పత్తుల వైపు మళ్లినా.. ఆసాములు, కార్మికులు మాత్రం ఏం చేయాలో దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నారు. సాంచాల పనే తెలిసిన కార్మికులు వేరే పనికి వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమ 60వ వసంతంలోకి అడుగు పెట్టబోతుండగా దేశ యవనికపై మరోసారి విషాద బిందువుగా సిరిసిల్ల నిలువబోతున్నది. ఇటీవల జరిగిన నేత కార్మికుల బలవన్మరణాలు ఈ విషయాన్నే తేటతెల్లం చేస్తున్నాయి. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమ చరిత్ర సమస్తం ఒడుదొడుకులమయమే. సొంత పెట్టుబడులతో మూడంచెల వ్యవస్థగా నడుస్తున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆరు నెలలు మాంద్యం, ఆర్నెళ్లు గిరాకీతో నెట్టుకొస్తున్నది. అయితే గత మూడు దశాబ్దాల్లో నాలుగు అతి భారీ సంక్షోభాలను పరిశ్రమ చూడటం గమనార్హం. ఉమ్మడి రాష్ట్రంలో మరమగ్గాలు అత్యధికంగా ఉన్న ప్రాంతం సిరిసిల్ల. ఆ తర్వాతి స్థానం చిత్తూరు జిల్లా నగరిది. మహారాష్ట్రలోని పవర్‌లూం పారిశ్రామిక కేంద్రాల ప్రభావంతో సిరిసిల్లలోనూ కుటీర పరిశ్రమగా పవర్‌లూం పరిశ్రమ ఎదిగింది. దేశవ్యాప్తంగా పవర్‌లూం పరిశ్రమ 80 శాతం వరకు అసంఘటిత రంగం ఆధ్వర్యంలోనే నడుస్తున్నది. అయితే నగరితో పోలిస్తే సిరిసిల్లలో తొలినాళ్ల నుంచి మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడంతో వస్త్ర ఉత్పత్తిదారులు దూరప్రాంతాల్లోని దళారుల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. స్టెపల్, కాటన్, టెక్నో ముతక రకం వస్త్ర ఉత్పత్తులకు నిలయంగా పేరొందిన సిరిసిల్ల అద్దకం పరిశ్రమ పెట్టీకోట్‌ల భారీ విక్రయాలకు చిరునామాగా మారి ఏండ్ల తరబడి మరమగ్గాలను బతికించింది. టెక్నో ఉత్పత్తులు ప్రారంభమయ్యాక సిరిసిల్లలో వస్త్ర ఉత్పత్తుల్లో మౌలిక మార్పు వచ్చింది. ఈ క్రమంలో 80వ దశకంలో వస్త్ర ఉత్పత్తిదారుల్లో కొందరు దివాలా తీయడంతో బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలా.. సిరిసిల్లలో విషాద మరణాల పర్వం ఆరంభమైంది. హుండీల వ్యవస్థ, వస్త్ర ఉత్పత్తుల విక్రయాలలో అవాంఛిత పోటీతత్వం కారణంగా ఆత్మహత్యలు కొనసాగుతూ వచ్చాయి. 1997 వరకు ఇదే తంతు కొనసాగింది. 2001లో ఓ నేత కార్మికుడు మరణించగా.. 1997 నుంచి 2001 వరకు 156 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. అయితే 2001లో రాజీవనగర్‌లో కొండ కిష్టయ్య కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడటంతో.. ఆ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మీడియా ద్వారా ఆ విషాద ఘటన విస్తృతంగా ప్రచారం కావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టి మొదటిసారిగా సిరిసిల్లపై పడింది. నాటి కేంద్ర మంత్రి విద్యాసాగర్‌రావు చొరవ, వాజపేయి సర్కార్ తీవ్ర ఒత్తిడితో అప్పటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పలు చర్యలు చేపట్టాల్సి వచ్చింది. పవర్‌లూంలకు సగం విద్యుత్తు సబ్సిడీ, బద్దెనపల్లిలో టెక్స్‌టైల్ పార్క్, నూలు డిపో తదితర నిర్ణయాలను నాటి సర్కార్ తీసుకున్నది. విద్యుత్తు రాయితీ వల్ల ఎంతో ప్రయోజనం చేకూరింది. రెండు జతల సాంచెలున్న ఆసామి కుటుంబం.. మూడు, నాలుగేండ్లలోనే ఆరు జతల ఆసామిగా ఎదిగింది. ఆ తర్వాత 2004లో వైఎస్సార్ అధికారంలోకి రాగా.. 2006, 2008లో మళ్లీ నేతన్నల మరణ మృదంగం చోటుచేసుకోవడంతో సిరిసిల్ల ప్యాకేజీ, 2,500 ఇండ్ల స్థలాలను వైఎస్సార్ ఇచ్చారు. నేతన్నల కుటుంబాల్లోని మహిళలకు పావలా వడ్డీకే రుణాలతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయి. 2009-10 వరకు సిరిసిల్లలో పవర్‌లూంల సంఖ్య 21 వేలకు పెరిగింది. వలసలు దాదాపుగా నిలిచిపోయాయి. మహారాష్ట్ర, గుజరాత్‌లకు చెందిన పరిశ్రమ దృష్టి సిరిసిల్లపై పడింది. ఆ తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, 2017 నుంచి సిరిసిల్ల మరమగ్గానికి ఆర్‌వీఎం, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లతో కార్మికులకు బతుకుల్లో వెలుగులు నిండాయి. సిరిసిల్లను దేశంలోనే అగ్రపథాన నిలిపిన కేసీఆర్ సర్కార్ అందరి దృష్టిని ఆకర్షించింది. సిరిసిల్లలో పవర్‌లూంలకు ప్రభుత్వమే ఆర్డర్లు ఇవ్వాలన్న దశాబ్దాల డిమాండ్ నెరవేరింది. అంతేకాకుండా, సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమ విస్తృతికి తీసుకున్న చర్యలు, అప్పారెల్‌ను అభివృద్ధి చేయడం లాంటివన్నీ సిరిసిల్ల అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయి. దేశంలో అన్ని టెక్స్‌టైల్ కేంద్రాల్లో ఉన్నట్టుగానే సిరిసిల్లలోనూ పవర్‌లూం సెక్టార్ మూడంచెల విధానంలోనే ఉన్నది. మాస్టర్ వీవర్ అంటే పెట్టుబడి పెట్టే యజమాని, ఆసామి అనే జాబ్ వర్కర్, వీవర్ అనే కార్మికుడు ఉండే ఈ వ్యవస్థలో మాస్టర్ వీవర్‌పై విమర్శలున్నాయి. మాక్స్ సొసైటీలు, ఎస్‌ఎస్‌ఐ యూనిట్లకు ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చింది.

# ఢిల్లీలో వరదనీటి ప్రమాదం

## అండర్ పాస్‌ల వద్ద మునిగి వృద్ధుడు, ఇద్దరు బాలల మృతి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కూడళ్లలో ఉన్న అండర్‌పాస్‌లు నీటితో నిండాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓఖ్లాలోని అండర్‌పాస్‌లో నిలిచిన నీటిలో మునిగి వృద్ధుడు మరణించాడు. మృతుడ్ని 60 ఏళ్ల దిగ్విజయ్ కుమార్ చౌదరిగా గుర్తించారు. స్కూటీ నడిపిన ఆయన అక్కడి నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఔటర్ నార్త్ ఢిల్లీలోని సమయ్‌పూర్ బద్లీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం అండర్‌పాస్‌లో నీటిలో మునిగి ఇద్దరు బాలురు, మరోచోట ఇద్దరు పిల్లలు చనిపోయారు. కాగా, ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బేస్‌మెంట్ ప్రాంతం శనివారం కూడా వరద నీటితో నిండింది. ఆపరేషన్ థియేటర్, ట్రామా సెంటర్ కూడా నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ వైద్య సేవలు నిలిపివేసినట్లు ఎయిమ్స్ అధికారి తెలిపారు. అయితే విద్యుత్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితి సీరియస్‌గా ఉన్న నలుగురికి శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. నిలిచి ఉన్న నీటిని మోటార్ పంపుల ద్వారా తోడినట్లు వెల్లడించారు.


# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం

## తెలంగాణకు భారీ వర్ష సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలూలతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది. అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది? మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచనలు చేశారు. రానున్న రెండు రోజులు ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతుంది.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వ్యయం పెంపు



## నిబంధనలకు విరుద్ధంగా అనుమతులపై సీఎం ఆగ్రహం

## మౌఖిక ఆదేశాలతో ఎలా పెంచుతారని రేవంత్ ప్రశ్న

## గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని సీఎం ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ÷రైయ్యారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పారు. హైదరాబాద్‌తో పాటు సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఆస్పత్రి విసయంలో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ఆయన మండిపడ్డారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అయితే.. ఇదిలా ఉంటే.. వరంగల్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్న సీఎం.. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని, వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని, నగర



అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.



# నిబంధనలకు లోబడే అవగాహన

## జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు జగదీశ్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారాస హయాంలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ కొనుగోళ్ల విషయంపై విచారణ జరుపుతోన్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉన్న విద్యుత్ అవసరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ వాతావరణం దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. 2003 కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడే ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది దోహదపడిందేగానీ, ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. భద్రాద్రి విద్యుత్ కేంద్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణం విషయంలో అప్పుడు ఉన్న చట్టాలకు, నిబంధనలకు లోబడే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్‌ఈఎల్ ముందుకురావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొనే నల్గొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్‌ఎ÷-లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఒక విషయంలో విచారణ జరుపుతున్నప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన అందరినీ విచారించాలి గానీ, కొంతమంది వద్దే సమాచారం తీసుకొని మీడియా సమావేశంలో మాట్లాడటం బాధకరమన్నారు. ఇది తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లు ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు సుదీర్ఘ లేఖను జగదీశ్‌రెడ్డి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు పంపించారు.

# జూలై 1నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

## గొల్లప్రోలులో పెషన్లు పంపిణీ యేయనున్న డిప్యూటి సిఎం

**కాకినాడ, అక్షిత ప్రతినిధి :**

కాకినాడ జిల్లాలో పర్యటించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ షెడ్యూల్ సిద్ధం అయ్యింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. జులై 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు పవన్ కళ్యాణ్ పర్యటన ఉండబోతుందని ప్రకటించారు. తొలి రోజు గొల్లప్రోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, జూలై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే, జులై 2వ తేదీన సాయంత్రం జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఇక, జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ఆయన ప్రసంగించనున్నారు. అయితే, ఇవాళ ( శనివారం ) పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలోని కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి.. మొక్కులను చెల్లించుకున్నారు. కాగా, కొండగట్టుకు వెళ్తుండగా తెలంగాణలోని బీజేపీ- జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# చరిత్ర సృష్టించిన భారత మహిళా జట్టు

## 6000 స్కోరు సాధించిన మొదటి ఉమెన్స్ టీమ్‌గా రికార్డు

అక్షిత ప్రతినిధి :

భారత మహిళా జట్టు చరిత్ర సృష్టించింది. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేసిన జట్టుగా, 6000 స్కోరు సాధించిన మొదటి ఉమెన్స్ టీమ్‌గా టీమిండియా రికార్డులకెక్కింది. చెపాక్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ ఆల్‌టైమ్ రికార్డులు నెలకొల్పింది. మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఆరు వికెట్లు కోల్పోయి 603 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా పేరిట ఉన్న అత్యధిక స్కోరు (575/9 డిక్లేర్) రికార్డును బద్దలుకొట్టింది. మహిళల టెస్టు క్రికెట్‌లో అత్యధిక స్కోరు సాధించిన జాబితాలో భారత్ (603/6 డిక్లేర్, దక్షిణాఫ్రికాపై-2024) అగ్రస్థానానికి ఎగబాకింది. తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా (575/9 డిక్లేర్, దక్షిణాఫ్రికాపై-2024), ఆస్ట్రేలియా (569/6 డిక్లేర్, ఇంగ్లండ్‌పై-1998), ఆస్ట్రేలియా (525 ఆలౌట్, భారత్‌పై- 1984), న్యూజిలాండ్ (517/8, ఇంగ్లండ్‌పై- 1996) ఉన్నాయి.ఓవర్‌నైట్ స్కోరు 525/4తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ విరామానికి కొద్దిసేపు ముందు తొలి ఇన్నింగ్స్‌ను 603/6 వద్ద డిక్లేర్ చేసింది. హర్మన్ ప్రీత్ సింగ్ (69బీ 115 బంతుల్లో, 4 ఫోర్లు), రిచా ఘోష్ (86బీ 90 బంతుల్లో, 16 ఫోర్లు) నిలకడగా శనివారం ఆటను మొదలుపెట్టారు. ఈ క్రమంలో అర్ధశతకాలు అందుకున్నారు. అయితే దూకుడగా ఆడే క్రమంలో వీరిద్దరు స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్‌కు చేరారు. రిచా సెంచరీ సాధించే వరకు ఇన్నింగ్స్ కొనసాగించాలనుకున్న భారత్ ఆమె ఔటవ్వడంతో డిక్లేర్ చేసింది. కాగా, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధాన, షెఫాలీ వర్మ తొలి వికెట్‌కు 292 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. షెఫాలీ వర్మ డబుల్ సెంచరీ సాధించింది. 197 బంతుల్లో 205 పరుగులు చేసింది. 23 ఫోర్లు, 8 సిక్సర్లు బాదింది. మరో ఓపెనర్ తృటిలో 150 మార్క్‌ను చేజార్చుకుంది. 161 బంతుల్లో 149 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరింది. స్మృతి 27 బౌండరీలు, 1 సిక్సర్ బాదింది. జెమీమా రోడ్రిగ్స్ (55బీ 94 బంతుల్లో, 8 ఫోర్లు) హాఫ్ సెంచరీతో సత్తాచాటింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో డెల్మీ టకర్ రెండు వికెట్లు తీసింది.



## టీమిండియాను ఓడించాలంటే అలా ఆడాలి: రికీ పాంటింగ్

అక్షిత ప్రతినిధి :

టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియాను ఓడించాలంటే ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా స్వేచ్ఛగా ఆడాలని సౌతాఫ్రికా క్రికెటర్లకు ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ సూచించాడు. మరికొద్ది గంటల్లో బార్బోడస్ వేదికగా ప్రారంభమయ్యే ఈ మెగా ఫైనల్లో టీమిండియా, సౌతాఫ్రికా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లు సంచలన ప్రదర్శనతో ఓటమెరుగని టీమ్స్‌గా ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఓవైపు 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని టీమిండియా భావిస్తుంటే.. మరోవైపు తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికా విజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతోంది.



అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన 32 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికా ప్రపంచకప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా ఆటగాళ్లకు రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశాడు. 'ప్రపంచకప్ ఫైనల్ చేరిన ప్రతీ టీమ్.. ఇతర మ్యాచ్‌ల్లానే ఈ మ్యాచ్ కూడా అని చెబుతుంటారు. పెద్ద వేడుక కాదనే విషయాన్ని దాచే ప్రయత్నం చేస్తారు. కానీ ఇది ఏ మాత్రం సరికాదు. ఫైనల్ ఆడుతున్నామనే ఉత్సాహం ప్రదర్శించాలి. సౌతాఫ్రికా ఆటగాళ్లకు గతంలో ప్రపంచకప్ ఫైనల్ ఆడిన అనుభవం లేదు. కాబట్టి ఈ రాత్రిని ఆస్వాదించే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలి. ప్రిపరేషన్స్, ఆటలో ఏ మాత్రం తేడా లేకుండా ఆడాలి. ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా సౌతాఫ్రికా ఓడిపోలేదు. కాబట్టి వాళ్లు తమ ఆటలో పెద్దగా మార్చుకోవాల్సిన అవసరం లేదు. కొత్త ప్రయత్నించాల్సిన పని కూడా లేదు. కేవలం తమ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చే ప్రయత్నం చేయాలి. జట్టుగా సమష్టిగా రాణించేందుకు కృషి చేయాలి. ఇలా చేస్తే టీమిండియాపై ఘన విజయం సాధించగలరు.'అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.

## రిజర్వ్‌డే ఉన్నా ఎందుకు ఉపయోగించరు?

అక్షిత ప్రతినిధి :

టీ20 వరల్డ్ కప్‌లో ఆఖరి సమరానికి వేళైంది. బార్బడోస్ వేదికగా టైటిల్ పోరులో భారత్- దక్షిణాఫ్రికా ఇవాళ రాత్రి 8 గంటలకు తలపడనున్నాయి. 13 ఏళ్లుగా దూరమవుతున్న ప్రపంచకప్‌ను ఈసారి తప్పక దక్కించుకోవాలని భారత్ పట్టుదలతో బరిలోకి దిగుతోంది. మరోవైపు ప్రపంచకప్ ఫైనల్‌కు తొలిసారి అర్హత సాధించిన దక్షిణాఫ్రికా.. 'చోకర్స్' ముద్రను చెరిపేసుకుని ట్రోఫీతో ఇంటికి వెళ్లాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే ఫైనల్ మ్యాచ్‌కు వరుణుడు ముంపు పొంచి ఉంది. తుదిపోరుకు వర్షం ఆటంకం కలిగించే పరిస్థితులు ఉన్నాయి. మ్యాచ్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు వర్షం పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. స్థానిక కాలమాన ప్రకారం ఉదయం 10.30 గంటలకు మొదలవుతుంది. వాతావారణ శాఖ సూచన ప్రకారం అక్కడ ఉదయం 7 గంటల నుంచి రెండు గంటల పాటు వాన కురిసే ఛాన్స్ ఉంది. అయితే భారీ వర్షం కాకుండా మోస్తారు జల్లులే కురిసే అవకాశాలు ఉన్నాయి. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి వర్షం తగ్గుముఖం పడుతుంది. కానీ తడి ఔట్ ఫీల్డ్ కారణంగా టాస్ ఆలస్యమయ్యే ఛాన్స్ ఉంది. అయితే ఓ ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత వరుణుడు మళ్లీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో మ్యాచ్‌కు ఆటంకం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. వరుణుడు తీవ్ర ప్రతాపం చూపి మ్యాచ్‌ను కొనసాగడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆదివారం రిజర్వ్ డేగా ప్రకటించారు. అయితే రిజర్వ్ డే ఉన్నప్పటికీ శనివారమే మ్యాచ్‌ను ముగించడానికి ప్రయత్నిస్తారు. దాని కోసం సెకండ్ ఇన్నింగ్స్‌లో ఓవర్లను తగ్గించే అనుమతి కూడా ఉంది. వర్షం కారణంగా మ్యాచ్‌కు ఆటంకం కలిగితే శనివారం అదనంగా 190 నిమిషాలు కేటాయిస్తారు. ఆ సమయానికి ఛేదన చేసే జట్టు కనీసం 10 ఓవర్లు ఆడితే మ్యాచ్ విజేతను ప్రకటిస్తారు. ఈ పరిస్థితుల్లో ఆదివారం ఆటను కొనసాగించాలని భావించరు. సెమీఫైనల్స్, ఫైనల్స్ నిబంధనల ప్రకారం మ్యాచ్ విజేతను ప్రకటించడానికి ఇరు జట్లు కనీసం 10 ఓవర్లు ఆడాల్సి ఉంటుంది. అయితే శనివారం అదనపు సమయంలో కూడా ఇరు జట్లు కనీసం 10 ఓవర్లు కూడా ఆడలేని స్థితిలో ఉంటే రిజర్వ్ డే రోజుకు ఆటను కొనసాగిస్తారు. రిజర్వ్ డే రోజు కూడా మ్యాచ్ జరక్కపోతే ఉమ్మడి విజేతలుగా ప్రకటిస్తారు. బార్బడోస్ వేదికగా ఈ ప్రపంచకప్‌లో ఎనిమిది మ్యాచ్‌లు జరిగాయి. అందులో ఓ మ్యాచ్ రద్దయింది. మరో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. మిగిలిన మ్యాచ్‌ల్లో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు, ఛేదన చేసిన జట్టు చెరో మూడు సార్లు గెలిచాయి. బ్యాటింగ్, బౌలింగ్‌కు పిచ్ సమాన అవకాశాలు ఉంటాయి. టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్‌కే మొగ్గు చూపొచ్చు.



# రూ.10 వేల కోట్లకు జీఎస్టీ ఫ్రాడ్..

## తొమ్మిది నెలలుగా పరారీలో ఉన్న మోసగాడి అరెస్ట్..!

అక్షిత ప్రతినిధి :

మోసగాళ్లు రకరకాలుగా ఉంటారు.. టెక్నాలజీ పెరగడంతో సైబర్ ఫ్రాడ్ చేసే వారు కొందరు ఉంటే.. మరి కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి అధికారులను బురిడీ కొట్టిస్తుంటారు. మోసపూరితంగా ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ పొందడానికి బాబర్ ఖాన్ ఓ వ్యక్తి దొంగిలించిన, ఫోర్జ్ ఐడీ కార్డుల ఆధారంగా నకిలీసంస్థలు సృష్టించాడు. అలా దేశవ్యాప్తంగా సంస్థలు తయారు చేసి రమారమీ రూ.10 వేల కోట్ల జీఎస్టీకి శఠగోపం పెట్టాడు. వేల కొద్దీ కంపెనీలు తయారు చేసి.. వాటి పేరు మీద ఈ-వే బిల్లులు రూపొందించి, ప్రభుత్వం నుంచి ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ పొందాడు. ఈ సంగతిని నొయిడా పోలీసులు గతేడాది జూన్ ఒకటో తేదీన గుర్తించారు. జీఎస్టీ ఫ్రాడ్ ముఠా ఉందని అనుమానించారు. దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, సిర్సా, జైపూర్, ఛింద్వారా ప్రాంతాల వాసులు 47 మందిని బాబర్ ఖాన్ తన ఫ్రాడ్ లో భాగస్వాములను చేశాడు.దర్యాప్తులో సంక్లిష్టతతో నొయిడా పోలీసులు బాబర్ ఖాన్ (31) మీద రూ.25 వేల రివార్డు ప్రకటించారు. బాబర్ ఖాన్ తన మోసాలకు పేద ప్రజల ఆధార్ కార్డులను వాడుకున్నాడని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒక జర్నలిస్ట్ పాన్ కార్డు వివరాలు మోసపూరితంగా వాడుకుని రెండు కంపెనీలు సృష్టించాడు. మరో కంపెనీని సృష్టిస్తే జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. చివరకు నొయిడా పోలీసులు అతడి ఇంట్లోనే బాబర్ ఖాన్ ను అదుపు చేశారు. వీరిపై ఈ నెల మూడో తేదీన గ్యాంగ్ స్టర్ చట్టం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ మోసంలో పాల్గొన్న 47 మందిలో 33 మందిని అరెస్ట్ చేశారు. 2021 నుంచి తాను ఈ గ్రూపుతో కలిసి మోసాలు చేశానని చెప్పాడు. ఎన్ని ఐడీ నంబర్లు క్రియేట్ చేశాడన్న సంగతి ఇంకా తెలియరాలేదు. గురువారం అతడ్ని నొయిడాలోని స్థానిక న్యాయస్థానం ముందు హాజరు పర్చగా జ్యుడిషియల్ రిమాండ్ విధించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## బీఎస్‌డీఏ పరిమితి రూ.10 లక్షలు

అక్షిత ప్రతినిధి :

సెక్యూరిటీల మార్కెట్‌లో చిన్న మదుపరుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. బేసిక్ సర్వీస్ డీమ్యాట్ అకౌంట్ (బీఎస్‌డీఏ) పరిమితిని శుక్రవారం రూ.10 లక్షలకు పెంచింది. ప్రస్తుతం ఇది రూ.2 లక్షలుగానే ఉండటం గమనార్హం. రెగ్యులర్ డీమ్యాట్ ఖాతాకు మరింత సరళతరమైన వెర్షనే ఈ బీఎస్‌డీఏ. చిన్న పోర్ట్‌ఫోలియోలతో ఉన్న మదుపరులపై డీమ్యాట్ చార్జీల భారాన్ని తగ్గించాలని 2012లో దీన్ని సెబీ పరిచయం చేసింది. సెప్టెంబర్ 1 నుంచి కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వస్తాయని సెబీ తెలియజేసింది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ఖాతాదారుల కోసం %ఒ%౦0 సెటిల్మెంట్‌ను పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) అనుమతించింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. ఏదైనా సెటిల్మెంట్ రోజున ఉదయం 11 గంటల వరకు ట్రస్టీ బ్యాంక్ ద్వారా ఎన్‌పీఎస్ విరాళాలు అందినైట్టైతే.. అదే రోజున (%ఒ%౦0) వాటిని పెట్టుబడిగా పెట్టడం జరుగుతుందని, అంతేగాక ఖాతాదారుల నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ)కు కూడా దాని ప్రయోజనాన్ని జత చేస్తామని పీఎఫ్ఆర్డీఏ ఓ పత్రికటనలో స్పష్టం చేసింది. ఇప్పటిదాకా ట్రస్టీ బ్యాంక్.. సెటిల్మెంట్ జరిగిన తర్వాతి రోజున (%ఒ%౦1) అందిస్తున్నది.ఉదాహరణకు సోమవారం పనివేళలు ముగిసేదాకా వచ్చిన విరాళాలు.. మంగళవారం ట్రస్టీ బ్యాంక్ ద్వారా పెట్టుబడులకు వీలుగా అందుతున్నాయి. కానీ ఇకపై విరాళాలు గనుక ఉదయం 11 గంటలలోపు వస్తే.. అదే రోజున ట్రస్టీ బ్యాంక్ అందిస్తుందని పీఎఫ్ఆర్డీఏ తెలియజేసింది. దీంతో పెట్టుబడులు వెంటనే జరిగిపోతాయన్నది. ఇదిలావుంటే ప్రస్తుతం డీ-రెమిట్ విరాళాలను సెటిల్మెంట్ రోజు ఉదయం 9:30లోగా అందితేనే.. అదే రోజున ఇన్వెస్ట్ చేయడం జరుగుతున్నది. దీంతో ఈ సమయాన్ని కూడా ఉదయం 11 గంటలకు పొడిగించారు.



## ఆరేండ్లలో 60 లక్షల కార్ల విక్రయాలు.. ఇదీ టాటా మోటార్స్ బ్లూ ప్రింట్ ..!

అక్షిత ప్రతినిధి :

దేశంలోని ప్రధాన కార్ల తయారీ సంస్థలు మారుతి సుజుకి, హ్యుందాయ్ మోటార్ ఇండియాలతో పోటీ పడుతున్న టాటా మోటార్స్ సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నది. 2030 నాటికి దేశీయ కార్ల మార్కెట్లో 18-20 శాతం వాటాను సొంతం చేసుకోవాలని ప్రణాళిక రూపొందించుకున్నది. 2030 నాటికి ఏటా దేశీయంగా 60 లక్షల కార్లు అమ్ముడవుతాయని టాటా మోటార్స్ అంచనా వేసింది. 2024-25 నుంచి 2029-30 నాటికి ఏయేటికాయేడు ఆరు శాతం కార్ల విక్రయాలు పెరుగుతాయని పేర్కొంది.ఒకవైపు సంప్రదాయ పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్లు, మరోవైపు ఎలక్ట్రిక్ కార్ల సెగ్మెంట్లో కొత్త మోడల్ కార్లను ఆవిష్కరిస్తూ దేశీయ మార్కెట్లో తన వాటా పెంచుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నదని టాటా మోటార్స్ ఎండీ శైలేష్ చంద్ర చెప్పారు.2027 నాటికి కార్పొరేట్ ఏవరేజ్ ఫ్యుయల్ ఎఫిషియెన్స్ (కేఫ్ 3) నిబంధనలు అమల్లోకి వస్తాయన్నారు శైలేష్ చంద్ర. అప్పటి కల్లా ఎలక్ట్రిక్ కార్లు, సీఎన్జీ వాహనాల వాడకం రోజురోజుకు వృద్ధి చెందుతుందన్నారు. మరోవైపు సంప్రదాయ ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) వాహనాలపై ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందన్నారు. వచ్చే ఐదారేళ్లలో కార్ల మార్కెట్లో పలు ట్రాన్షిషన్లు చోటు చేసుకుంటాయన్నారు. ప్రజలలో డిస్పోజబుల్ ఇన్ కం పెరగడంతోపాటు షార్టర్ వెహికల్ ఓనర్ షిప్ పీరియడ్ వంటి అంశాలు కార్ల కొనుగోళ్ల పెరుగుదలకు దారి తీస్తాయని చెప్పారు. గత కొన్నేండ్లుగా అదనపు కార్ల కొనుగోళ్లు పెరిగాయని, ఫస్ట్ టైం కార్ల కొనుగోలుదారుల సంఖ్య తగ్గుతోందన్నారు.






# బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి

## ..బిసి నేత తిరుమలగిరి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలలో బీసీ యువజన సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. కోర్సులు పూర్తయిన విద్యార్థులకు ప్రభుత్వం తరఫున రావాల్సిన బకాయిలు రాకపోవడంతో పూర్తిగా ఫీజు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. గతంలో ప్రతి పేద విద్యార్థి చదువుకునే విధంగా పూర్తి స్కాలర్షిప్ ప్రతి సంవత్సరం ప్రభుత్వమే విడుదల చేసేది, గత 3 సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు కూలి పనులు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కళాశాల యజమాన్యాలు బీసీ విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్లు తీసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లిస్తే ప్రతి పేద విద్యార్థి చదువుకునే అవకాశం ఉంటుందనే ప్రభుత్వం ఆలోచన చేసి బీసీ విద్యార్థులను చదువులకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను ను తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాయించి నరసింహ,చిలకల మురళి యాదవ్, మహేశ్వరపు నరేష్, ఎర్రవెల్లి గంగాధర్, పాల్గొన్నారు.

# పెన్షన్ అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలం

## టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైదులు గౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచి, అమలు చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లో పెట్టాలని టీటీడిబిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ కోరారు. ఏపీలో ఇటీవల అధికారం చేపట్టిన చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏప్రిల్ నుంచి పెన్షన్లను అమలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని, సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లను తక్షణమే పెంచి, డిసెంబర్ నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు అందాల్సిన పెన్షన్లపై పోరాటం చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అడ్డుపడే ప్రభుత్వాన్ని కచ్చితంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెన్షన్‌దారులకు రేవంత్ సర్కారు 7 నెలలకు గానూ రూ.6,223 కోట్లు బాకీ పడిందన్నారు. అన్నిరకాల పింఛన్లపై ప్రతి నెల రూ.889 కోట్లు అవుతుందని, ఆ లెక్కన లబ్ధిదారులకు రూ.6,223 కోట్లు అందాలని అంచనాగా వివరించారు. ఇచ్చిన హామీలను రేవంత్ వెంటనే అమలు చేయాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎయూ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

## వారి అక్రమాలపై విచారణకు విద్యార్థుల డిమాండ్

## క్యాంపస్‌లో పర్యటించిన ఎంపి సిఎం రమేశ్, ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :**

ఏయూలో చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. విసి ప్రసాద్ రెడ్డి రాజీనామా చేసినా వదిలేది లేదని, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ జేమ్స్ స్టీఫెన్ రాజీనామాలతో యూనివర్సిటీలో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. వైసీపీ సమయంలో చేసిన అక్రమాలపై, చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు డిమాండ్ చేశారు. శనివారం ఏయూలో ఎంపీ సీఎం రమేష్, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి వంశీకృష్ణ యాదవ్ రాజీనామాలతో యూనివర్సిటీలో పర్యటించారు. ఉద్యోగులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. న్యాయపరమైన విచారణ చేయిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో రాజకీయాలు ఉండకూడదని అన్నారు. విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదన్నారు. అధ్యాపకులు,విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోని ముందుకు వెళ్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా స్పెషల్ ఎగ్జామ్స్ నిర్వహించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రసాద్ రెడ్డి వలన ఇబ్బందులకు గురైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూకు పూర్వవైభవం తీసుకువస్తామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



# ఖాళీ సీసాలు ఎత్తేసి.. మందుబాబుల అడ్డాకు చెక్

## అక్షిత ఎఫెక్ట్


మందుబాబులకు అడ్డాగా మారిన
పట్టణ ప్రకృతి వనం..





### స్పందించిన శానిటేషన్ విభాగం అధికారులు..

### మందుబాబులకు అడ్డాగా పట్టణ ప్రకృతి వనం..

### పరిసరాలు శుభ్రంగా ఉండాలి కనిపించని స్వచ్ఛ సర్వేక్షన్ పేరుకేనా..?

### విచ్చలవిడిగా కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలు

### పట్టణ ప్రకృతి వనం అడ్డ..అనే కథనాన్ని అక్షిత జాతీయ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన శానిటేషన్ విభాగం సిబ్బంది అధికారులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వదిలారు. మందు బాబులకు స్థావరంగా మారిన పట్టణ ప్రకృతి వనంలో తాగి పడేసిన ఖాళీ సీసాలను తొలగించారు. ప్రకృతి రమణీయ అందాలను పట్టణ ప్రజలు ఆస్వాదించాల్సి ఉండగా మందు బాబులకు అడ్డాగా మారుతోంది. అసాంఘిక కార్యకలాపాలకు స్థావరంగా నిలిచింది. ఆయా అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కదిలిన మున్సిపల్ అధికారులు. మందుబాబులకు అడ్డాగా పట్టణ ప్రకృతి వనం అనే శీర్షికతో అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక ప్రచురించింది.పట్టణ ప్రగతి వనాలకు హరితహారంకు కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు ప్రభుత్వాలు కానీ దుండిగల్ పురపాలకలో మాత్రం కనిపించని స్వచ్ఛ సర్వేక్షన్ శానిటేషన్ విభాగం పారిశుద్ధం పడకేసినట్లు ఉంది ఎక్కడ వేసిన గొంగడి అక్కడేసినట్లే అస్తవ్యస్తంగా తయారైంది దుండిగల్ పురపాలక సానిటేషన్ విభాగం సిబ్బంది నిర్లక్ష్యమా? అధికారుల వైఫల్యమా? విమర్శలు బలంగా వినిపిస్తున్నాయనే అక్షిత జాతీయ దినపత్రిక వార్తతో పట్టణ ప్రకృతి వనంలో శానిటేషన్ విభాగం అధికారులు అక్కడికి చేరుకొని అక్కడ ఉన్నటువంటి మందు సీసాలను వెంటనే తొలగించి దుండిగల్ స్థానిక పోలీస్ స్టేషన్ లో దుండిగల్ పురపాలకలో ఉన్నటువంటి పట్టణ ప్రకృతి వనంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మందుబాబులు అడ్డాలకు చెక్ పెట్టేందుకు ఫిర్యాదు పత్రం అందజేసినట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు. అక్షిత జాతీయ దినపత్రిక వార్తకు స్పందించి నందుకు శానిటేషన్ విభాగం అక్షిత జాతీయ దినపత్రిక యాజమాన్యానికి సాయిపూజ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ ఓ ప్రైవేట్ వైద్యశాలలపై ఆకస్మిక తనిఖీ

### ఆర్ఎంపీల, ప్రైవేట్ వైద్యశాలలపై జిల్లా వైద్యాధికారి కొరడా

### కోదాడలో విజయ

### హాస్పిటల్స్ సీజ్

**కోదాడ, అక్షిత ప్రతినిధి**







లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి కోటాచలం అన్నారు. శనివారం చివ్వేంల మండలం ఎంజి తండాకు చెందిన సుహాసిని మృతి ఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



తనిఖీలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని విజయ హాస్పిటల్ లో స్కానింగ్ తీసినట్లుగా గుర్తించి హాస్పిటల్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని హాస్పిటల్ సీజ్ చేశారు. దీనితో పాటుజిల్లాలోని హుజూర్ నగర్ పట్టణంలోని కమల హాస్పిటల్, మఠంపల్లిలోని నాగేందర్ హాస్పిటల్ లు సీజ్ చేసినట్లు చెప్పారు.కోదాడ లోని విజయ హాస్పిటల్ లో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ కాంపౌండర్ లు అబార్షన్ చేసినట్లు గుర్తించారు.రెండు కాన్పు ల్లో ఆడ బిడ్డకు జన్మనిచ్చి మూడోవ కనుపులో కూడా అడ్డ బిడ్డ పుడుతుందాన్ని తెలుసుకొని అబార్షన్ చెప్పించిన బాధితులు తెలిపారు.విజయ హాస్పిటల్ లో అబార్షన్ చేయడానికి బేరం కుదరకపోవడంతో హుజూర్ నగర్ లోని కమల హాస్పిటల్ కి వెళ్లినట్లు వెల్లడించారు. మఠంపల్లిలో ఉన్న నాగేందర్ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.హుజూర్ నగర్ లోని మామిడి తోటలో అబార్షన్ చేసినట్లు తెలిపిన సుహాసిని భర్త,బంధువులు...ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అబార్షన్ చేస్తున్నట్లు గుర్తించిన జిల్లా వైద్యాధికారి...ఇద్దరు కంపౌడర్ల ను పోలీసుల అదుపులో ఉన్నారు. ఘటనకు బాధ్యులైన ఇద్దరు కాంపౌండర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# భారతీయ సినీ పతాకను రెపరెపలాడించిన కల్కి

ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రంపై సినీ సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాగ అశ్విన్ దర్శకత్వంలో సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చి సూపర్‌హిట్ టాక్ తెచ్చుకొంది. తాజాగా మెగాస్టార్, చిరంజీవి , రాజమౌళి ఈ చిత్ర బృందాన్ని సోషల్ మీడియాలో అభినందించారు. ఈ మేరకు చిరు ట్వీట్ చేశారు. 'కల్కి గురించి అన్ని చోట్ల చక్కని స్పందన వినిపిస్తోంది. నాగ్ అశ్విను మైథాలజీ, సైంటిఫిక్ జానర్ కథను ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపికా వంటి భారీ క్యాస్టింగ్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. నా అభిమాన నిర్మాతలు అశ్వినీదత్, ప్రియాంక, స్వప్నాలకు అభినందనలు. ప్యాషన్, కరేజ్‌తో టీమంతా సాధించిన సక్సెస్ ఇది. మన సినిమాలు భారతీయ జెండాను మరింత ఎత్తున రెపరెపలాడేలా చేస్తున్నాయని అన్నారు. ÷ూజమౌళి సినిమా గురించి ట్వీట్‌లో రివ్యూ ఇచ్చారు. 'కల్కి' మూవీలో కొత్త ప్రపంచం నిర్మాణాన్ని ఇష్టపడ్డా. అద్భుతమైన సెట్టింగ్‌లతో ఇది నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లింది. డార్లింగ్ తన టైమింగ్, టాలెంట్‌తో చంపేశాడు.

# అమెరికాలో కల్కి ఫోబియా


## వసూళ్లలో భారీ రికార్డు

ప్రభాస్ 'కల్కి' సినిమా సంచలనం సృష్టిస్తోంది. పురాణాలకు సైన్స్‌ను ముడిపెట్టి నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రభాస్‌తో పాటు అగ్రనటీనటుల నటనకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. రిలీజ్‌కు ముందే ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్న 'కల్కి'.. విడుదల తర్వాత కూడా హవా కొనసాగిస్తోంది. నార్త్ అమెరికాలో ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. నాగ్ అశ్విన్ ఈ చిత్రాన్ని హాలీవుడ్ రేంజ్‌లో రూపొందించారు. దీంతో అక్కడి ప్రేక్షకులనూ ఈ సినిమా మెప్పిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే పలు సినిమాల రికార్డులను బ్రేక్ చేసిన 'కల్కి'.. రిలీజ్ తర్వాత అన్నిటిని దాటి టాప్‌లో నిలిచింది. ప్రీమియర్స్ కలెక్షన్స్‌లోనే 3.8 మిలియన్ డాలర్లతో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా రికార్డును సొంతం చేసుకుంది. ప్రీమియర్స్‌లోనే 'ఆర్ఆర్ఆర్' కలెక్షన్స్ క్రాస్ చేయడం విశేషం. ఈ సినిమా తర్వాత స్థానాల్లో 'ఆర్ఆర్ఆర్' (3.46మిలియన్లు), 'సలార్' (2.6ఓ), 'బాహుబలి2' నిలిచాయి. ప్రీమియర్స్, మొదటిరోజు కలెక్షన్స్ కలిపి అమెరికాలో 'కల్కి' 5 మిలియన్ డాలర్లు వసూలుచేసింది. అమెరికాలో ఎక్కువ కలెక్షన్లు సాధించిన తెలుగు సినిమాల్లో 'కల్కి' ఒక్క రోజులోనే 5వ స్థానాన్ని సొంతం చేసుకుంది. అలాగే అత్యంత వేగంగా 5 మిలియన్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఈ కలెక్షన్లు ఇలాగే కొనసాగితే బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేయడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఈ వీకెండ్‌కు కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.




# సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన సత్యభామ

సుమన్ చిక్కాల దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ పోలీసు ఆఫీసర్‌గా నటించిన చిత్రం 'సత్యభామ' క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మెప్పించింది. ఇప్పుడీ సినిమా సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అలరిస్తోంది. నవీన్‌చంద్ర కీలకపాత్రలో కనిపించిన ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవి వర్మ, తదితరులు నటించారు.ొకె.సత్యభామ షీ టీమ్‌లో ఏసీపీ స్థాయిలో పనిచేస్తుంటారు. చూడటానికి శాంతంగా కనిపించినా, నేరస్థుల నుంచి నిజాలు రాబట్టడంలో దిట్ట. తనకు అప్పజెప్పిన కేసుల్ని అంత సులభంగా వదిలిపెట్టదని పేరు. రచయిత అమరేందర్ (నవీన్‌చంద్ర)ని ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆమె వ్యక్తిగత జీవితానికంటే, వృత్తికే ఎక్కువ సమయం కేటాయిస్తుంటుంది. షీ టీమ్‌లో పనిచేస్తున్నప్పుడే హసీనా అనే ఓ బాధితురాలు గృహహింసని అనుభవిస్తూ సాయం కోసం సత్యభామ దగ్గరికి వస్తుంది. ఆ తర్వాత హసీనా తన భర్త చేతిలో దారుణ హత్యకి గురవుతుంది. హసీనాతోపాటు, ఎంతోమంది జీవితాలతో ఆడుకున్న ఆ నేరస్థుడిని పట్టుకునే క్రమంలో సత్యభామకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ కేసుని ఆమె వ్యక్తిగతంగా తీసుకోవడానికి కారణమేమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# అండమాన్‌లో సూర్య, పూజాహెగ్డేలపై చిత్రీకరణ

కథానాయకుడు సూర్య ప్రస్తుతం తన 44వ చిత్రంతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పూజా హెగ్డే కథానాయిక. ఈ చిత్ర తొలి షెడ్యూల్ కొన్నాళ్ల క్రితమే అండమాన్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇప్పుడిది ముగింపు దశకు చేరుకుంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా ఇప్పటికే సూర్య, పూజలపై రెండు పాటలు చిత్రీకరించినట్లు సమాచారం. అలాగే సూర్యపై ఓ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించినట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారని.. జులై తొలి వారాంతానికి ఈ షెడ్యూల్ పూర్తవుతుందని తెలుస్తోంది. ఇక రెండవ షెడ్యూల్‌ను జులైలోనే ఊటీలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రేమ, యాక్షన్, వినోదాల మేళవింపుతో ఉన్న ఓ ఆసక్తికర కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతమందిస్తున్నారు.





# నెంబర్ ప్లేట్, నెంబర్ లేని 15 బైకులు సీజ్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఉన్నతాధికారుల ఆదేశానుసారం శనివారం వాహన తనిఖీలు నిర్వహించి అందులో భాగంగా 15 నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున తెలిపారు. ఇప్పటివరకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ మాత్రమే నిర్వహించామన్నారు. జూలై ఒకటి నుండి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడమే గాక వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా వాహనాల నెంబర్ ప్లేట్ల సంబంధిత పత్రాలను కలిగి ఉండాలన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి.

**ఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో పని చేయుచున్న ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల జవాబుదారీతనం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు జవాబుదారీతనం తో సేవలందించాలని, ఉద్యోగులు, సిబ్బంది తప్పక సమయాపాలన పాటించాలని సూచించారు. కార్యాలయాల్లో రికార్డ్ గదులతో పాటు హాజరు రిజిస్టర్స్ లను పరిశీలించారు. సమయానికి రాని సిబ్బందిపై వాకప్ చేశారు, రికార్డ్స్ గదుల్లో సరైన రీతిలో రికార్ధులను ఉంచాలని అలాగే అన్ని కార్యాలయాలను ఎప్పడికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా రెవెన్యూ, ఎలక్షన్ సెల్, రెవెన్యూ రికార్డ్ రూమ్, డిపిఆర్ఓ, డి టి ఓ, డి ఎం హెచ్ ఓ, డిపిఓ, డి ఆర్ డి ఏ, డి ఎం, పౌర సరఫరాలు, శాఖఉద్యాన తదితర శాఖలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పీఎస్ లో కౌన్సిలర్ పై మహిళలు ఫిర్యాదు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది గాగిల్లపూర్ తాండా టూ లోని ఓ స్థలం విషయంలో మహిళలపై దురుసుగా ప్రవర్తించి,అసభ్య పదజాలంతో దూషించాడన్న కారణంతో అదే గ్రామానికి చెందిన మహిళలు దుండిగల్ పురపాలక 27వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ శంకర్ నాయక్ పై ఫిర్యాదు చేశారు,ఫిర్యాదు స్వీకరించిన పోలీస్ లు విచారణ చేపడుతున్నట్లు సమాచారం దుండిగల్ సిఐ సిహెచ్ శంకరయ్య ను వివరణ కోరగా బూ వివాదం విషయంలో గాగిల్లపూర్ తాండాకు చెందిన కొర్ర వసంత మరి కొందరు తమను అసభ్యంగా మాట్లాడుతూ,దాడులకు పాల్పడన్నాదంటూ ఈ నెల 14న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు,విచారణ జరుపుతున్నామని,పూర్తి వివరాలు ఆధారంగా పరిశీలనా చేస్తున్నావ్ బాదిత మహిళలను వివరణ కోరగా సర్వే నంబర్ 157,158 గాగిల్లపూర్ తాండాలో మాకు సబందించిన 5 గుంటల భూమి దరణిలో వ్యవసాయ భూమిగా చూపిస్తుందన్నారు,వ్యవసాయ భూమిలో మున్సిపల్ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారన్నారు,మా భూమిని ఆక్రమించుకోవడమే కాక మా పైన స్థానిక కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్ దాడులకు పాల్పడుతున్నదంటు మున్సిపల్,పోలీస్ స్టేషన్ల చుట్టూ గత కొంతకాలంగా తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని బాదిత మహిళలు కొర్ర వసంత,కొర్ర దేవి ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మా సమస్యను పరిష్కరించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అండతో శంకర్ నాయక్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాం నుండి మాపై దౌర్జన్యానికి దిగుతున్నదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా మాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,మాపై అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడులకు దిగుతున్నారంటూ పోలీస్ లకు ఫిర్యాదు చేసి 15 రోజులు గడిచినా పట్టించుకోవడంలేదన్నారు.



# సాగు రైతులకే రైతు బంధు







## సొసైటీలో తీర్మానాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు బంధు పథకం కింద ఆర్థిక సాయమందించాలని రైతులు కోరారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ల, ఆలగడప, మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతు బందు(రైతు భరోసా) పథకంపై రైతుల అభిప్రాయములు, సూచనల కొరకు ప్రత్యేక మహాజన సభలు శనివారం నిర్వహించగా పాల్గొన్న రైతులు అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలియజేస్తూ ఐదెకరాలు, పదెకరాల లోపు వారికి ఇస్తే బాగుంటుందన్నారు. గుట్టలు, పుట్టలు, సాగు చేయని భూములు, వెంచర్లకు ఇవ్వవద్దని మినహాయించాలని అధికంగా, పాత విధానంలో కొన్ని మార్పులు చేసి ఇవ్వాలని కొంతమంది కోరారు. కార్యక్రమంలో తడకమల్లా, ఆలగడప, మిర్యాలగూడ సంఘాల చైర్మన్లు పాదూరి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ వి.వెంకటేశ్వర్లు, వి.రామకృష్ణ, బంటు శ్రీనివాస్, డైరెక్టర్లు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్, మిర్యాలగూడవ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పోరెడ్డీ నాగమణి, మండల వ్యవసాయ అధికారి గుర్రం సరిత, ఎఇఓ కె.రమేష్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంబాయి, ఆడిట్ ఆఫీసర్ చైతన్య, సెక్రటరీ ఎసి.నర్సయ్య, స్టాఫ్ ఎస్కే.రూహిద్, సిహెచ్.మాల్సూర్ రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రియుడు మోజులో పడి భర్తను హత్య చేసిన భార్య

**తన తమ్ముడి చావు పై అనుమానం**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు**

**భర్త అడ్డు తొలగించడానికి హత్య చేశారని రేణుక అనిల్ వెల్లడి.**

**పోలీసు వారిని పట్టుకుని వారిపై మర్డర్ కేసు చేసి కోర్టుకు హాజరు పరిచారు.**



**కోడంగల్, అక్షిత ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం బిచ్చల గ్రామంలో ఈనెల 12వ తేదీన జరిగిన మర్డర్ కేస్ వివరాల్లో కి వెళ్తే బిచ్చల గ్రామం చెందిన. కొరిడే రేణుక భర్త అశోక్ వయసు 36 సంవత్సరాలు కులం ఈడిగ,బదిగే అనిల్ తండ్రి చంద్రప్ప వయస్సు 27 సంవత్సరాలు కులం ముదిరాజ్ లు అందాజ ఆరు నెలల నుండి అక్రమ సంబంధం పెట్టుకుని రేణుక తన భర్త కోరిడి అశోక్, హైదరాబాద్లో తన వస్తువులను అమ్ముకొని వచ్చిన డబ్బులను తన భార్య పిల్లలను పోషించేవాడు. అంజాద ఐదు నెలల నుండి అశోక్ హైదరాబాద్ నుండి తన ఇంటికి వచ్చి అప్పటినుండి ఇక్కడే ఉండగా రేణుక,అనిల్ కు మధ్య ఉన్న అక్రమ సంబంధం విషయంలో అశోక్ ఇక్కడే ఉండడంతో వారికి ఇబ్బంది ఏర్పడగా అశోక్ అడ్డు తొలగించుకుంటే వారి అక్రమ సంబంధానికి ఎవరు అడ్డు ఉండరని 12-6 -2004 నాడు రాత్రి అశోక్ తన ఇంట్లో పడుకొని ఉండగా మధ్య రాత్రి సమయంలో రేణుక అనిల్ లు ఇద్దరు కలిసి అశోక్ గొంతు పిసికి చంపి ఎవరికి అనుమానం రానట్లు మరుసటి రోజు ఉదయం అశోక్ మద్యం సేవించి ఎక్కువ తాగి చనిపోయినాడు అని నమ్మించి13-06-2024 నాడు అందరి సమక్షంలో అంత్యక్రియలు పూర్తి చేసినారు. తరువాత అశోక అన్న కురిడి నరసింహులు కు తన తమ్ముడి చావుపై అనుమానం కలిగి ఇది తేది 18-6- 2024 నాడు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరపగా కొరోడే రేణుక, బాధేగే అనిల్ ఇద్దరు వారి ఆక్రమ సంబంధం విషయంలో అడ్డ తొలగించుకోవడానికి అశోక్ ను చంపగా వారిని పోలీసు వారు పట్టుకొని వారిపై మర్డర్ కేసు చేసి ఈరోజు కోర్టుకు పంపనయినది.

# జూలై 1న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ..కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం జూలై ఒకటిన ఉదయం 11 గంటలకు కార్యాలయ సమావేశం హాలులో మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. మిర్యాలగూడ బైపాస్ రోడ్డు నండిపాడు శివారు నుండి నాలుగు భాగాలుగా ప్రధాన మురుగు కాల్వలో పూడిక తీత పనులకు రూ.20 లక్షలు, హనుమాన్ పేట మస్జిద్ వంతెన నుండి ముత్తిరెడ్డికుంట వంతెన వరకు రెండు భాగాలుగా రూ.10లక్షల వ్యయంతో మురుగు కాల్వలో పూడిక తీత పనులు చేపట్టేందుకు ఏజెండాలుగా సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# 4న పంచాయతీల్లో ప్రజావాణి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవంతీపురం గ్రామపంచాయతీలో ప్రజావాణి కార్యక్రమం జులై 4 గురువారం ప్రారంభిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి తెలిపారు. ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందించే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. గ్రామ ప్రజలందరూ అవకాశాన్ని వినియోగించుకొవాలన్నారు. ప్రజావాణి ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామపంచాయతీలో ఉంటుందని గ్రామస్థాయిలో పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణ, మంచినీటి సరఫరా, నూతన కనెక్షన్లు, వీధి దీపాల సమస్య, ఇండ్ల నిర్మాణ అనుమతులు, రైతు భరోసా పథకం సమస్యలు, రైతు బీమా, ప్రధాని కిసాన్ పథకం, గర్భిణీ, శిశు, అంటువ్యాధుల నివారణ, సాధారణ వ్యాధులు చికిత్స, అత్యవసర వైద్య సేవలు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పథకం సహాయం, గ్రామస్థాయి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పింఛన్లు, మహిళా సంఘాల, బ్యాంకు రుణాల, పశు వైద్య సమస్యలుంటే ప్రతి గురువారం నిర్వహించే ప్రజావాణిలో తమ సమస్యలు వినతులు ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కారమయ్యే విధంగా తగు చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి గాయత్రి తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ హాలులో మండల పంచాయతీ అధికారి టీ. వీరారెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో పలువురు ఆయనను సన్మానించి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళ హనుమంతరెడ్డి, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, ఎస్ఎ భరద్వాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపీఓ కళావతి, టైపిస్ట్ ఫిరోజ్, జెఏ పోషయ్యలు పాల్గొన్నారు.

# హాఫ్ మారాథోన్ పోస్టర్లను ఆవిష్కరించిన సిఐ శ్రీను

**చేర్యాల,జూన్ 29 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేటలో జులై 28న జరిగే సిద్ధిపేట 2వ ఎడిషన్ హాఫ్ మారాథోన్ పోస్టర్లను శనివారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ దామోదర్ తో కలిసి పోస్టర్ను ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆరోగ్యం పరిరక్షణ లో భాగంగా 5 కె ఎంఎస్, 10 కె ఎంఎస్, 21.2 కెఎం ఎస్ కేటగిరి లలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయా కేటగిరి లలో ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిస వెంకటేశ్వర్లు, బాల భాస్కర్, సిద్ధిపేట రన్నర్ అసోసియేషన్ ప్రతినిధి అమరేందర్ రెడ్డి, బూరుగు కనకయ్య, అంబాల వెంకటేష్ దాసరి పర్శరాములు, పవన్, సిద్దారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఘనంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



వార్త 8లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 30 జూన్ 2024 పేజీలు : 8


# ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

## కలెక్టర్ నారాయణ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కస్తామని, క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ కు తెలిపారు శని వారం నల్గొండ జిల్లా కలెక్టరేట్లో ధరణి సమస్యలు, పరిష్కారాలపై రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిసిఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పగా ప్రిన్సిపల్ సెక్రటరీ తెలుపగా, నల్గొండ జిల్లాలో మండలాల వారీగా గ్రామాల ...మిగతా 2లో



## రామన్నపేట ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

వార్త 8లో





## ర్యాకల శ్రీనివాస్‌కు డాక్టరేట్

వార్త 8లో

## ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించిన డిజిపి,వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పర్యటనలో భాగంగా గీసుగొండ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ కు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పోలీస్ డీజిపి రవిగుప్త, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.



## కృత్రిమ మేధస్సు థీసిస్‌లో డాక్టరేట్ పొందిన ఎంపి రఘువీర్ రెడ్డి పిఎస్ అమరేందర్ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ అమరేందర్ రెడ్డికి మధ్య ప్రదేశ్ రాష్ట్రం భోపాల్ మానస సరోవర్ గ్లోబల్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పిహెచ్డి పట్టాను శుక్రవారం సాయంత్రం మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇంద్రసింగ్ పర్మార్, హుజూర్ భోపాల్ శాసనసభ సభ్యుడు ఇంద్రాసింగ్ పర్మార్, ఆరోగ్యభారతి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామేశ్వర శర్మ, యూనివర్సిటీ ఛాన్సలర్ తివారీ అందజేశారు. అమరేందర్రెడ్డి తన థీసిస్ లో కృత్రిమ మేధస్సులో చట్టపరమైన నైతికపరమైన చిక్కులు, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రత్యేక సూచనలు, కృత్రిమ మేధస్సుపై మొదటి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రత్యేక మెడల్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోతున్న రాపిడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనేక చట్టపర, నైతిక, మానవ హక్కుల చిక్కులు ఎదురవుతున్నాయన్నారు. అంతేకాకుండా, ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో, భారత హోం మంత్రి అమిత్ షా వీడియోను లోపభూయిష్ట వీడియో ఉపయోగించి మార్చారని,...మిగతా 2లో



## మృతునికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో

# దూసరి కనకయ్య కు 2,50,000. రూ. ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ మంత్రివర్యులు కొండా సురేఖకి ప్రత్యేక ధన్యవాదములు...

జనగామ, అక్షిత ప్రతినిధి:


జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామ గీత కార్మిక కుటుంబానికి చెందిన దూసరి కనకయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, ,వైద్యానికి పెద్ద మొత్తములో డబ్బులు అవసరం పడగ, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే దేవాదయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లి రెండులక్ష యాభై వేల రూపాయల( 2,50,000 ) ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి మంజూరు పత్రాన్ని భాదితుడు కనకయ్య కు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్( ఎల్ఓసి )ని మంజూరు చేయించిన మంత్రివర్యులు కొండా సురేఖ గారికి మరియు నాగపురి కిరణ్ కుమార్ గార్లకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు , బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి , ఉపాధ్యక్షుడు కుంట్ల కమలాకర్, ప్రధాన కార్యదర్శి గుడుగుల సతీష్, యూత్ అధ్యక్షుడు బొజ్జ అభి గౌడ్, ఎన్



ఎస్ యు ఐ అధ్యక్షుడు బుల్లి అజయ్ , మాజీ సర్పంచ్ ఏనుగుల ఓజోల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరు బిక్షపతి, పిట్టల శ్రీనివాస్, రాసురి రాజయ్య, ధర్మారం అయ్యాలం,మూసిని లక్ష్మయ్య ,లింగంపల్లి రాజు ,చింతల రవి,గంజి గోపాల్ , నల్ల నాగుల వెంకట చారి మరియు యూత్ నాయకులు లినిడిగొండ శ్రీమణి చంద్ర , దుల్మిట సంజయ్ నంద, ముషిని అఖిల్, బొడ్డు శ్రీకాంత్ కుంట్ల గణేష్, గాగిలాపురం భాను, మేక ఆంజనేయులు, మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం






(మొదటి పేజీ తరువాయి)

వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, త్వరలోనే జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.. అనంతరం నల్గొండ జిల్లాలో ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో కలెక్టర్ సి నారాయణరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్లో వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదించాలని, వీలైనంత తొందరగా పెండింగ్ లేకుండా చూసుకోవాలని, అదే తరుణంలో తప్పులు చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే శనివారం వరకు ఎటువంటి పెండింగ్ సమస్యలు లేకుండా అన్ని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీటిలో కోర్టు కేసులు, నాలా కేసులు , పిఓబి కేసులు , రివర్స్ బ్యాక్ కేసులు అన్నింటిని పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# బాలవికాసానికి వినోదం



## బకల్వాడ జడ్పిహెచ్ఎస్లో సాంస్కృతిక కార్యక్రమాలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ప్రతి నెల 4 వ శనివారంలో భాగంగా బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదవడం మాట్లాడడం, పాడటం, నృత్యం కథలు చెప్పడం తదితర ప్రక్రియలో



విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించే బాలవికాస కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు హిందీలలో కథ చెప్పడం, చదవడం, రాయడం పాడడం వివిధ నృత్యాలతో విద్యార్థులలో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడం జరుగుతుంది. నిరంతరం విద్యార్థులను చదువు పేరిట ఒత్తిడి చేయకుండా , వారు శారీరక మానసిక వికాసం చెందడానికి కార్యక్రమం దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్రెడ్డి అన్నారు. వివిధ ప్రక్రియలో పాల్గొన్న విద్యార్థినే విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాస్రెడ్డి జియావుద్దీన్, భాను, శైలజ, నీలియా, పద్మజ, వెంకయ్య, సైదులు, అనిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థుల క్రియాశీలత్వాన్ని అభినందించారు.

# కృత్రిమ మేధస్సు థీసిస్ లో డాక్టరేట్ పొందిన ఎంపి రఘువీర్ రెడ్డి పిఎస్ అమరేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె, సీనియర్ నటి రష్మిక మందన్న, మొదలైన డీప్ ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసినదేనన్నారు. ఇప్పటికే 86 కోట్ల భారతీయుల సమాచారం ఇతర దేశాల వారిచే దొంగిలించబడ్డదని ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సుపై అనేక ఆరోపణలున్నా యన్నారు. మానవ గోప్యత, భద్రత, పారదర్శకత, జవాబుదారీత నం, నిరుద్యోగం మొదలైన వాటికి పెద్ద ముప్పు ఉంది, సమస్యలన్నింటినీ అధిగమించడానికి, తన థీసిస్ లో, ఏకీకృత అంతర్జాతీయ సాంకేతిక చట్టాలు ఏర్పాటు చేయటం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. 2023 డిసెంబర్లో న్యూఢిల్లీలో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్పై అంతర్జాతీయ సదస్సులో భారత ప్రధాని మోదీ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్కు భవిష్యత్తులో తలెత్తే సమస్యలను అధిగమించడానికి పరిశోధనను కొనసాగిస్తానని, డాక్టరేట్ తన తల్లిదండ్రులు లక్ష్మి, కీ.శే విష్ణువర్ధన్ రెడ్డిలకు అంకితం చేస్తున్నానని తెలిపారు. అమరేందర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మహాదేవునిపేట గ్రామానికి చెందిన వారు.



# గర్ల్స్ హాస్టల్ ఏర్పాటుకై కొమ్మూరికి వినతి పత్రం

చేర్యాల,జూన్ 29 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలను కోరుతూ, శనివారం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకుల బృందం. ఈ విషయంపై ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి త్వరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు రంగు శివ శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ ఓ ప్రైవేట్ వైద్యశాలలపై ఆకస్మిక తనిఖీ

## ఆర్ఎంపీల, ప్రైవేట్ వైద్యశాలలపై జిల్లా వైద్యాధికారి కొరడా

## కోదాడలో విజయ హాస్పిటల్స్ సీజ్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి కోటా చలం అన్నారు. శనివారం చివ్వేంల మండలం ఎంజి తండాకు చెందిన సుహాసిని మృతి ఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని విజయ హాస్పిటల్ లో స్కానింగ్ తీసినట్లు గా గుర్తించి హాస్పిటల్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని హాస్పిటల్ సీజ్ చేశారు. దీనితో పాటుజిల్లాలోని హుజూర్ నగర్ పట్టణంలోని కమల హాస్పిటల్, మఠంపల్లి లోని నాగేందర్ హాస్పిటల్ లు సీజ్ చేసినట్లు చెప్పారు.కోదాడ లోని విజయ హాస్పిటల్ లో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ కాంపౌండర్ లు అబార్షన్ చేసినట్లు గుర్తించారు.రెండు కాన్పు ల్లో ఆడ బిడ్డకు జన్మనిచ్చి మూడోవ కనుపులో కూడా అడ్డ బిడ్డ పుడుతుందాన్ని తెలుసుకొని అబార్షన్ చెప్పించిన బాధితులు తెలిపారు.విజయ హాస్పిటల్ లో అబార్షన్ చేయడానికి బేరం కుదరకపోవడంతో హుజూర్ నగర్ లోని కమల హాస్పిటల్ కి వెళ్లినట్లు వెల్లడించారు.మఠంపల్లి లో ఉన్న నాగేందర్ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.హుజూర్ నగర్ లోని మామిడి తోటలో అబార్షన్ చేసినట్లు తెలిపిన సుహాసిని భర్త,బంధువులు... ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అబార్షన్ చేస్తున్నట్లు గుర్తించిన జిల్లా వైద్యాధికారి...ఇద్దరు కంపౌడర్ల ను పోలీసుల అదుపులో ఉన్నారు. ఘటనకు బాధ్యులైన ఇద్దరు కాంపౌండర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల,జూన్ 29 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మేడిశెట్టి బాలరాజు గుండెపోటుతో శనివారం మరణించిన ందున, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బాలరాజు పార్థివ దేహం పై పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించినారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కొమ్మురితోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఆడెపు చంద్రయ్య, పి ఆగం రెడ్డి, లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, కాటన్ శ్రీను, ఉన్నారు.

# నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోదాయకం: లయన్స్ గవర్నర్ వెంకట్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ఏ సంస్థలోనైనా నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయో దాయకమని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జనగామలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ సంస్థలో కూడా నాణ్యతతో కూడిన ప్రగతి జరగాలని అదే శ్రేయో దాయకమని ఆయన ఆకాంక్షించారు. వెంకటరెడ్డి ఆస్ట్రేలియాలోని మేల్బోర్న్ లో జరిగిన. 106వ అంతర్జాతీయ లయన్స్ మహాసభలో అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన 320 ఎఫ్ జిల్లా గవర్నర్గా పదవీ ప్రమాణ స్వీకారం చేసి వచ్చిన సందర్భంగా జనగామ ప్రాంతానికి చెందిన 7, 8 రీజియన్ ల లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు 8 వ రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ సంస్థ విశ్వవ్యాప్తంగా 200 పైగా దేశాలలో విస్తరించిందని ఇంకా మన సేవలు విస్తృత పరిచేందుకు సభ్యుల సంఖ్య పెంచాలని సంస్థ ఆశయమని అన్నారు. ఇందుకు అనుగుణంగానే ప్రగతి అటు సేవలోనూ ఇటు సభ్యత్వాల పెంపుదలోను సాధించాలని ఆయన అభిలాషించారు. జిల్లా ప్రణాళిక అమలు చేయుటలో సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తొలుత 7 వ రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి స్వాగతం తెలిపారు. పూర్వ జిల్లా గవర్నర్లు కే. గోవింద్ రాజ్, డాక్టర్ డీ లవకుమార్ రెడ్డి డాక్టర్ కే రాజేందర్ రెడ్డి, టీ. లక్ష్మినరసింహారావు, కన్న పరశురాములు, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్ రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్ లు అల్లాడి ప్రభాకర్ రావు ఏ నర్సిరెడ్డి, వై సంజీవరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి చెందిన వివిధ క్లబ్బుల సారథులు, ప్రతినిధులు జిల్లా గవర్నర్ ను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ సమావేశంలో రీజియన్ కార్యదర్శులు పప్పు వెంకటరెడ్డి కన్నా శ్రీనివాసు, జోన్ చైర్మన్ ఫజ్జురి జయహరి తదితరులు పాల్గొన్నారు. జోన్ చైర్మన్ శ్రీభాశ్యం రఘు వందన చేశారు. జిల్లా హానరరీ కమిటీ సమావేశంలో....అనంతరం ఆబాద్ లయన్స్ భవన్ లో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అధ్యక్షతన జరిగిన జిల్లా హానరరీ కమిటీ జూన్ నెల సమావేశంలో జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణ విశేషాలతో పాటు అంతర్జాతీయ మహాసభ విశేషాలను సమావేశంలో ఆయన వివరించారు. అన్ని స్థాయిలలో మిషన్ 1.5 సభ్యత్వ గ్రోత్ గురించి అందరూ శ్రద్ధ వహించి 2027వ సంవత్సరాంతానికి చేయాలనే లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డా. చంద్రశేఖర్ ఆర్యా, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్ లు డా. కే. సుధాకర్ రెడ్డి, కె. గోవింద్ రాజ్, డా. కె. రాజేందర్ రెడ్డి, డా. డి. లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, టి. లక్ష్మీ నరసింహ రావు, ముచ్చ రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పి.డి.జి. అంజయ్యకు పరామర్శఅస్వస్థత గా ఉన్న సీనియర్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం ఆంజయ్య గృహం వెళ్లి జిల్లా గవర్నర్, పూర్వ జిల్లా గవర్నర్ లు ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని శేష జీవితమంతా లయన్స్ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశించారు.




# జులై 1న జరిగే రాజ్ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

## పీ వై యల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, దరవత్ రవి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మే 5న నిర్వహించిన నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని పరీక్ష ఫలితాలను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం పివైఎల్ సమావేశం నల్గొండ నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పీ వై యల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రవి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వారన్నారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ మూలంగా విద్యార్థుల భవిష్యత్తు




ప్రశ్నార్థకంగా మారిందని వారన్నారు. పరీక్ష పత్రాల లీకేజీ పట్ల కనీసం స్పందించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కనీసం విద్యార్థుల పట్ల ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కనీసం తెలుగు విద్యార్థులకు జరిగిన అన్యాయం పట్ల కనీసం స్పందన లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని నీట్ పరీక్షలను తిరిగి నిర్వహించాలని, సరైన పద్ధతులో పరీక్షలు నిర్వహించనటువంటి ఎన్టియే సంస్థను రద్దు చేయాలని, పరీక్షల లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జులై 1న రాజ్ భవన్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, నీట్ పరీక్షల మూలంగా అన్యాయని గురైన విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మున్నా అశోక్, కోశాధికారి బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకిత భావమే పదవికి వన్నె....





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆంజనేయరాజు, స్టాటిస్టికల్ అధికారి జితేందర్ రెడ్డిలు సతీసమేతంగా పాల్గొన్నారు. అలాగే ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలందించి, ప్రజలమన్నలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయని అన్నారు.పదవీ విరమణ ఉద్యోగానికే కానీ మనసుకు కాదన్నారు. సమాజ సేవలో పాల్గొని తరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్లతో 6 రోడ్లు మంజూరు

### -వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు.కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ-జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు. అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు.అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7



కిలోమీటర్ల తో ఖమ్మం చూట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు. ఖమ్మం చూట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు.మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్ల.జగ్గయ్యపేట తల్లాడ వైరా కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్ నేషనల్ హై వే అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణ యత్నం మానుకోవాలి...మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అలా చేస్తే వేలాది కార్మిక కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపించి అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పెట్టుబడిదారులకు వత్తాసు పలికే విధంగా ప్రధాని మోడీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారీ ఐలయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, చిరుమల్ల బిక్షం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామా రెవెన్యూ శివారులో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పెదలందరికి పట్టాలు ఇవ్వాలని సిపిఎం బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రోజున పేదలు వేసుకున్న గుడిసెలను సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ప్రభుత్వం ఇండ్ల పట్టాల పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలు గడిచిన ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు అన్నారు. బచ్చన్నపేట మండలంలో ఇళ్ల స్థలాలు లేక డబుల్ బెడ్ రూమ్, రాక వేలాదిమంది అద్దె కొంపలలో నివాసం ఉంటు వేలాది రూపాయల ఇంటి అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు సరైన ఉపాధి దొరకక కూలీ దొరకక ఆర్థిక ఇబ్బందుల్లో పేద ప్రజలు ఉన్నారన్నారు.

# నాలా ఆక్రమణలను ఉపేక్షించం...జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



వర్షాకాలం నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వరద నీరు ప్రవాహానికి కీలకమైన నాలాలు ఎక్కడ ఆక్రమణలకు గురయినా ఉపేక్షించవద్దని తక్షణ కూల్చివేతలు చేపట్టాలని స్పష్టం చేసారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం, పారిశుద్ధ్యం, బయో డైవర్సిటీ విభాగాల అధికారులతో కలిసి చందానగర్ సర్కిల్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శనివారం విస్తృత పర్యటనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని ఏసీ బస్ స్టాప్ , హఫీజ్‌పేట్ తమ్మిడికుంట చెరువు, కొండాపూర్ ఆర్‌టీఏ కార్యాలయం, కొత్తగూడ అండర్ పాస్, మాదాపూర్ 100 ఫీట్ల రోడ్, అండర్ పాస్, మియాపూర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చౌరస్తా, నడిగడ్డ తండా ప్రాంతాలలో పర్యటించి రహదారులపై నీరు నిలుస్తున్న ప్రాంతాలను, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే ఇరుకైన ప్రాంతాలను పరిశీలించారు. తమ్మిడికుంట చెరువు ఔట్ లెట్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించాలని, నాలాపై ఉన్న ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అండర్ పాస్ల లోపన ఉన్న బాక్స్??? డ్రైన్లలో నిల్వ ఉన్న ఇసుక, ఇతర వ్యర్థాలను తొలగించి నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఎన్ కన్వెన్షన్ రహదారిని మార్కవుట్ చేయాలని, వాహనాల రద్దీని తట్టుకునేలా అవసరాన్ని బట్టి విస్తరించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో పలు ప్రాంతాలలో రహదారులపై నీరు నిలుస్తుండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నందున నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదిన చేపట్టాలన్నారు. మరింత మెరుగైన రవాణా కోసం రహదారులను సౌకర్యంగా చేసేందుకు అవసరమైన తగు ప్రతిపాదలను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ రాజ్‌కుమార్, ఈఈ మల్లిఖార్జున్, డాక్టర్ కార్తీక్, డీఈ శ్రవంతి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కూలి పెంచాలి..! భూమి పంచాలి...!!

## వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి సింగార రమేష్...!!!

జనగామ, అక్షిత ప్రతినిధి:




శనివారం రోజున ఇంజ ఎల్లయ్య, కూరపాటి లక్ష్మి అధ్యక్షతన బచ్చన్నపేటలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మహాసభ జరిగింది. ఈ మహాసభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగార రమేష్ హాజరై మాట్లాడుతూ కూలి పెంచాలి.. భూమి పంచాలని... అనే నినాదంతో... సిపిఎం పార్టీ ముందుకు సాగుతుంది... బచ్చన్నపేట మండలంలోని చిన్ననాంచెర్ల రెవెన్యూ శివారు గోపాల్ నగర్ గ్రామంలో 174 సర్వే నంబర్ గత కొంత కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని అక్కడ ఉంటున్న ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులకు పెంచి... 600 రూపాయల కూలి పెంచాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చేవరకు వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, వారికి అండగా నిలబడి వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మహాసభలో మండల అధ్యక్షులుగా ఇంజ ఎల్లయ్య, కార్యదర్శిగా తాళం రాములు, ఉపాధ్యక్షులుగా కొడుకుల సిద్దయ్య, కూరపాటి లక్ష్మి, సహాయ కార్యదర్శిగా బొట్టు కలమ్మ, భూమయ్య, కమిటీ సభ్యులుగా పయ్యావుల శ్రీలత, పాకాల కవిత, బింగి అరుణ, తుర్కపల్లి సుజాత, భావనలపల్లి సంపూర్ణ, దానబోయిన బాలరాజు, శాకంపల్లి కనకయ్య, కనకం విజయ్, విద్యాల శ్రీలత, కొలుగూరి అరుణ, చెన్నూరి మాధవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...



# ప్రార్థనమందిరాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప బ్లాక్ 33 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రీస్తు సంఘం చర్చ్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం పాస్టర్ వందన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, ఆ ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెషిక్, మూర్తి, చిట్టిబాబు, సతీష్, జమ్మయ్య, మహేష్, జయమ్మ, రాజు, రామకృష్ణ, రాజు, ఆనంద్, శ్రీరాములు, ధీరజ్, సందీప్, వినయ్ పాల్గొన్నారు.

# ఖానమెట్ విలేజ్ సిద్ధి వినాయక నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్న రెండు భారీ కట్టడాలపై చర్యలు తీసుకోండి.



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

చందానగర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో మాదాపూర్ డివిజన్ ఖానామెట్ విలేజ్ సిద్ధివినాయకనగర్ లో సర్వే నంబర్ 11/ 28 లో గల ప్లాట్ నెంబర్ 70,71 మరియు73,74 రెండు బహుళ అంతస్తులు జి. హెచ్. ఎం. సి , హెచ్.ఎం.డి.ఏ ల అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని పిల్లర్ పుటింగులు వేసే సమయంలో చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకొనక పోగా బుట్ట దాఖలు చేశారని సత్వరమే చర్యలు తీసుకోవాలని లేదంటే శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కి ఫిర్యాధు చేస్తామని తెలంగాణ బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడ శ్రీనివాస్ తెలిపారు.



# జైలులో కేజ్రీవాల్ హత్యకు కుట్ర!?

ఖమ్మం/ అక్షిత బ్యూరో :




జైలులోనే కేజ్రీవాల్ కు వైద్యం అందకుండా చేసి చట్టబద్దంగా హత్యచేసేందుకు మోదీ అమిత్ షా లు కుట్రలు చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అద్యక్ష కార్యదర్శులు స్వర్ణ సుబ్బారావు గంధం పుల్లయ్య లు ఆరోపించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఆఫ్ తెలంగాణా కన్వీనర్ డా. దిడ్డి సుదాకర్ తదితర కార్యకర్తల అరెస్టు ను ఖండిస్తూ నేడుఒక పత్రికా ప్రకటనవిడుదల చేశారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళన లో బాగంగా హైదరాబాద్ లో ఆందోళన చేశారని పోలీసులు అదుపులోనికి తీసుకున్న కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ పాల్గొనకుండా చేసి బిజెపి గెలవాలనే కుట్రలో భాగంగానే కేసులపై కేసులు పెట్టిఎలాంటి ఆదారం లేకుండా నిర్బంధం విధిస్తున్నారని వారు విమర్శించారు. 30 ఏళ్ళుగా డయాబెటిస్ తో బాధపడుతున్న కేజ్రీవాల్ కు సరైన వైద్య సౌకర్యాలు మందులు అందకుండా చేయడం ద్వారా చట్టబద్దంగానే హత్యకు బిజేపి కి తొత్తులుగా మారిన సిబిఐ ఈడీలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కేజ్రీవాల్ పై కేసు లో నేరం చేసిన ఎలాంటి ఆదారం లేదని దిగువ కోర్టు ఇచ్చిన బెయిల్ రద్దుకు ప్రయత్నించడమే కాక యఫ్ఐఆర్ చేసిన రెండేళ్ళ తర్వాత సిబిఐ జైళ్ళోనే కేజ్రీవాల్ ను మరో మారు అరెస్టు చేయడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. అవినీతిపరులు తీవ్రమైన కేసులు ఉన్నవారిని అందలం ఎక్కిస్తూ నిజాయితీ పరులైన మంత్రులు ముఖ్యమంత్రులను జైలు పాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలముందు హడావిడి గా ఇడిఅరెస్టు చేసిన ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎలాంటి నేరం చేయలేదని కోర్టు వ్యాఖ్యానం చేసిందని దీనికి ఎవరు జవాబుదారీ వహిస్తారని వారు ప్రశ్నించారు. డిల్లీ ఎన్నికల వరకు కేజ్రీవాల్ ఇతర ఆఫ్ నేతలు బయటకు రాకుండా చేసేందుకు కోర్టులకు దారుణంగా తప్పుడు సాక్ష్యాలు దర్యాప్తు సంస్థలు అందజేసికేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి సిబిఐ బిజెపి స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే కేజ్రీవాల్ ఆఫ్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరణ చేయాలని హైదరాబాద్ లో అరెస్టు చేసిన ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కన్వీనర్డా. దిడ్డి సుదాకర్ ఇతర కార్యకర్తలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై న్యాయవాదులకు అవగాహనా తరగతులు





ఖమ్మం/ అక్షిత బ్యూరో :

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై న్యాయవాదుల కు అవగాహనా తరగతులు ఖమ్మం డిపిఆర్సి భవనంలో నిర్వహించారు. ఇండియన్ అసోసియోషన్ ఆప్ లాయర్స్( ఐఏఎల్ )ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ లతిఫ్ ఐఏఎల్ గౌరవ సభ్యుడు పి. అమర్ చంద్ ఐఏఎల్ కార్యదర్శి జివి లక్ష్మి నారాయణ మహిళా ప్రతినిది షేక్ నస్రీన్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ శనివారం పట్టణంలో జరిగిన న్యాయవాదులకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల గురించి వరంగల్ సీనియర్ న్యాయవాది గంటా విద్యాససాగర్ రెడ్డి అవగాహన కల్పించారు. పాత చట్టాల బ్రిటిష్ కాలంనాటి ఇండియన్ పీనల్ కోడ్ 1860 క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ 1973 ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్ధానంలో బారతీయ న్యాయ సంహిత బారతీయ నాగరిక్ సురాక్ష సంహిత బారతీయసాక్ష్యం చట్టం పేరుతో తీసుకొచ్చిన చట్టాల గురించి ఆయన కూలంకుశంగా న్యాయవాదులకు వివరించారు. షేక్ నస్రీన్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఐఏఎల్ నేషనల్ కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ రావు ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్లమాధవరావు తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్ధన్ రావు ఖమ్మం జిల్లా ఐఏఎల్ కార్యదర్శి ఓరుగంటి శేషగిరి రావు ఐఏఎల్ సీనియర్ నాయకుడు పి పట్టాబి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ ఏడునూతల శ్రీనివాసరావు బిచ్చాల తిరుమల రావు నేరెళ్ళ శ్రీనివాసరావు ఎండి పర్వేజ్ ఎం సతిష్ రాకేష్ మధు టి సందిప్ సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.




# మానంద తీర్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి ః.

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సంస్థ అందిస్తున్న సాంకేతిక శిక్షణా పరిజ్ఞానాన్ని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రామానంద తీర్థ ట్రేనింగ్ అధికారి డాక్టర్ ఎన్ విహారి కృష్ణ కోరారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లా లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో స్వామి రామానంద తీర్థ సంస్థలో 15 రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు జులై 08 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. సుమారు 6 మాసాల పాటు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ మరియు భోజన వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ ముగిసిన వెంటనే ప్లేస్మెంట్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులు రూపాయలు 12 వేల నుండి 18 వేల వరకు వేతనం పొందవచ్చని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వ ధీన్ దయాల్ ఉద్యోగ్ కౌన్సిల్ యోజన మరియు మేథా చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలు పొందిన యువతీ యువకులు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవాలని ఆయన సూచించారు. సాయి యాదాద్రి సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతీ యువకులను చైతన్యం చేసి, రామానంద తీర్థ ఆద్వర్యంలో ఇస్తున్న ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ పరిజ్ఞానాన్ని విస్తృత పరుస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేష్, రామానంద తీర్థ మీడియా ఇంచార్జ్ వై.ఎస్ చక్రవర్తి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, యాదాద్రి సేవాశ్రమం డైరెక్టర్లు లింగం, రాజశేఖర్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబిషేకం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :
ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం లో రైతులకు ఏకధాటిగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రకటన చేసినందుకు తెలంగాణ సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర కరుణాకర్ రెడ్డి ఎల్లమరెడ్డి వెంకటరెడ్డి దోంతు వెంకన్న తిరుమల వెంకట్ రెడ్డి షేక్ రహీం పాషా సూరం శెట్టి ఉపేందర్ తూము సత్యనారాయణ భాగం కోటయ్య పంగిడి బిక్షం కాలంగి వాసు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సజ్జా త్రివేది, హైమావతిల దాతృత్వం అభినందనీయం

**10 లక్షల విలువ గల వాటర్ ఫిల్టర్ లు అందజేత**

**సజ్జా సూర్య నారాయణ, సరోజిని, ఎర్నేనేని వెంకటేశ్వరరావు,శకుంతల ల జ్ఞాపకార్థం భారీగా విరాళాలు**

**దాతల ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే చందర్ రావు,టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి**

**కోదాడ అక్షిత ప్రతినిధి**





దాతృత్వం తో తల్లిదండ్రుల పేర్లు సమాజంలో చిరస్థాయిగా నిలిచి పోతాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,టిపిసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి లు అన్నారు. శనివారం కోదాడ రామలయం లో,తమ్మర హై స్కూల్ లో,కోదాడ బాలికల పాఠశాల కు,హుజూర్ నగర్ రోడ్ లో ప్రజల దాహార్తి తీర్చడానికి సజ్జా సూర్య నారాయణ, సరోజిని,ల ద్వితీయ వర్ధంతి సందర్భంగా రెండు లక్షల విలువగల ప్యూరిఫైడ్ వాటర్4 ప్లాంట్లు సుమారు 10 లక్షల విలువ గలవి విరాళంగా అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ వారు మాట్లాడారు. సజ్జ సూర్యనారాయణ సరోజిని ఎర్నేని వెంకటేశ్వరరావు శకుంతల జ్ఞాపకార్థం విద్య ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి సజ్జా త్రివేది చేయూతనివ్వడం ఆదర్శనీయమన్నారు. పాఠశాలలో విద్యార్థులు దేవాలయంలో భక్తులు దాతలు ఏర్పాటుచేసిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు భవిష్యత్తులో సబ్జా త్రివేది మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అనంతరం హుజూర్నగర్ రోడ్డులో అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీల రమేశ్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, పైడిమర్రి సత్యబాబు, గుళ్ల పల్లి సురేష్, కౌన్సిలర్ సామినేని నరేష్, దాతలు సబ్జా త్రివేది హైమావతి సరోజినీ నటేష్ కుమార్ బొజ్జ మోహన్ రావు నాగమణి వేనేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఏ నగర్ రోడ్ నెంబర్ 10 లో నోటీసుల కలకలం

**కాపాడండి అని బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ కి వినతి పత్రం..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ సర్వే నంబర్ 100,101 లో వారం రోజులుగా భూ ఆక్రమణల విషయంలో జరిగిన సంఘటనలు చివరకు ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు 15 సంవత్సరాలు గా నివసిస్తున్న ఎం.ఏ నగర్ పేద ప్రజల ఇళ్ళకి నోటీసులు ఇచ్చాయి. నూతనంగా ప్రభుత్వ భూమిలో ఆక్రమణ కి గురి అయిన స్ట్రక్చర్లను కూల్చి అనంతరం చాలా ఏళ్లుగా నివాసం లో జీవిస్తున్న నిరుపేద ప్రజల నెత్తిన పిడుగు పడ్డట్టు అయ్యింది దాంతో ఆందోళన చెందిన ఎం.ఏ నగర్ వాసులు సమస్య పరిష్కారం కోసం పేదల ప్రజలకి న్యాయం చేయాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి తమకి న్యాయం చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ కలసి ఆయనకి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన అధికారుల ఫోన్ చేసి పేద ప్రజల ఇళ్ళకి నోటీసులు ఇవ్వడం వారిని భయ భ్రాంతులకి గురి చేయవద్దని సానుకూల దృక్పథం తో ఉండాలని వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, ప్రకాష్ గౌడ్, గౌతమ్, మన్యం, వినోద్, అయ్యన్న లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పౌర హక్కుల దినోత్సవం ఉపయోగపడాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం ప్రతి నెల నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం వంతుకు కాకుండా గ్రామాలలో పౌరులకు ఉన్న హక్కులు సామాజికంగా వివక్షత గురవుతున్న దళితులకు ఉన్న చట్టాలు ప్రజలందరికీ అవగాహన కల్పించి నేటికీ వివిధ రూపాలలో కొనసాగుతున్న కుల వివక్షత రూపుమాపడానికి, దళితులు, గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి ఉపయోగపడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో మండల తహిశీల్దార్ అధ్యక్షతన ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వము ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం చాలా శుభ పరిణామమని కానీ ప్రభుత్వ అధికారులు ఎస్సీ వాడలకే పరిమితం చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనివల్ల పెద్ద ఉపయోగం లేదని అన్నారు. వివక్షతకు, దాడులకు, అభివృద్ధికి, విద్యకు, వైద్యంకు, ఉపాధికి దూరం ఉంటున్న దళితుల మధ్యన కార్యక్రమం నిర్వహించడం వల్ల ఏం ఉపయోగమని ప్రశ్నించారు. వివక్షతను గురి చేస్తున్న ప్రజలకు వివక్షతకు గురి చేయవద్దనే అవగాహన కల్పించవలసిన ప్రభుత్వము ఎందుకు పౌర హక్కుల దినోత్సవాన్ని దళితవాడలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న ఇంకా దళితులు అనేక రకాలైన సామాజిక వివక్షత కొత్త రూపంలో ఎదురుకుంటున్నారని వాటిపైన అధికారులు ఎందుకు పరిశీలన చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరికీ మధ్యన నిర్వహించి ప్రజలకు ఉన్న పౌరులకు చట్టాలను తెలియజేసి వివక్ష రూపాలను రూపుమాపడానికి కృషి చేయాలని సూచించారు. అనాది నుంచి దళితులు వివక్షతతో పాటు అభివృద్ధి, సంక్షేమము, విద్యా, వైద్యం, ఉపాధి, భూమికి దూరంగా ఉంటున్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వము దళితుల సమగ్ర అభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించి పాటుపడాలని అన్నారు. ప్రతినెల ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు అధికారులతో పాటు అందరూ పాల్గొనాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న వివక్షను రూపుమాపడానికి సహపంక్తి భోజనాలు, కులాంతర వివాహాలు, దేవాలయ ప్రదేశాలు ప్రజలందరి సమక్షంలో తరచుగా చేపడుతుంటేనే ప్రజలలో మార్పు వస్తుందని వివక్షత పోతుందని అందుకు జిల్లా యంత్రాంగం, జిల్లా ప్రజా ప్రతినిధులు తగిన బాధ్యత తీసుకొని కృషి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులలో రావలసిన నష్టపరిహారం తక్షణం విడుదల చేయాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం వెంటనే అందించాలని, గ్రామ గ్రామాన చట్టాల మీద అవగాహన కల్పించడానికి నిరంతర సదస్సులు నిర్వహించాలని నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు.



# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిజెపిలో తగిన గుర్తింపు ఉంటుంది

**పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్**

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ఒక సామాన్య కార్యకర్త నుండి ప్రధానమంత్రి స్థాయి వరకు ఎదుగ గలిగే అవకాశాలు ఉన్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేసి అధిక స్థానాలు గెలుపొందే విధంగా పార్టీని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. శనివారం రోజు మండలంలోని పెరకవేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన జెండా గద్దెను ప్రారంభించి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి, గద్దె నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన కర్ర శ్రీనివాసరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ పూసాల శ్రీమాన్ మండల పార్టీ అధ్యక్షుడు వద్లకొండ రవి నూనె అనిల్, శ్రావణ్ నియోజకవర్గస్థాయి నాయకులు మండల నాయకులు మరియు గ్రామ బిజెపి నాయకులు సుధాకర్ నిమ్మల అనిల్ రాసాల రాకేష్ కూన యాదగిరి వడగం జనార్ధన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామన్నపేట ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

### ఖాళీ డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి

### సిపియం ఆద్వర్యంలో జాయింట్ కలక్టర్‌కు వినతి

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్ గా మార్చి ఖాళీ డాక్టర్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపియం జిల్లా కార్యదర్శి యండి జహింగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సమస్యపై జిల్లా కలక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలక్టర్ గంగాధర్ కు వినతి పత్రం అందించి అనంతరం మాట్లాడుతూ డెబ్బై సంవత్సరాల చరిత్ర కలిగి ఆరు మండలా పేద ప్రజలకు వైద్య సేవలందించే రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతుంది. నిత్యం మూడు వందల మంది ఓపి చూపించుకుంటున్నారు. ముప్పై మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో ముగ్గురు మాత్రమే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏరియా హాస్పిటల్ అని బోర్డు పెట్టి పదేండ్లు గడుస్తున్నా చేతలు గడప దాటలేదు. రామన్నపేట మండల ప్రజలకు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళి ప్రయివేటు వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. నూతన భవనం కోసం శంకుస్థాపన వేసినా ప్రచారానికే పరిమితమయ్యింది యాబై పడకల ఆస్పత్రి కాకుండా వంద పడకలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే ఖాళీ పోస్టులు భర్తి చేయాలని తక్షణమే ప్రధాన సమస్యగా ఉన్న గైనకాలజిస్టును నియమచాలని అన్నారు. సమస్య పరిష్కరించకుంటే సిపియం ఆద్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్,కూరెళ్ళ నర్సింహ్మాచారి,గాదె నరేందర్, కందుల హనుమంతు,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు, ఆవనగంటి నగేష్,పిట్టల శ్రీనివాస్,అప్పం పాల్గొన్నారు.

# ర్యాకల శ్రీనివాస్‌కు డాక్టరేట్

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ను తమిళనాడు రాష్ట్రంలోని హొసూరుకు చెందినఏషియ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ వారు డాక్టరేట్ తో సత్కరించింది. శ్రీనివాస్ గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సందర్భంగా శనివారం గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి డాక్టరేట్ ను ప్రధానం చేసిన ఏషియ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మృతునికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందపురి అశోక్ తండ్రి మందపురి నర్సయ్య మరణించగా, శనివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించి , ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ హమ్యా నాయక్‌మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చినపాక ఎల్లయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య అశోక్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**



ఈదమ్మ తల్లి పండుగ మహోత్సవాలలో భాగంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా బైన్లోలచే సాంప్రదాయబద్ధంగా ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఆ తరువాత వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆ తరువాత బలిగంప తిప్పి సాయంత్రం 6 గంటల నుండి సామూహికంగా బోనాలని అమ్మవారికి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఏడుగురు గ్రామ దేవతలలో ఒకరైన ఈదమ్మ తల్లి రజకుల ఆరాధ్య దైవం రజకులు మన అందరి ఫిబ్రవరి అందించడం నిజంగా గొప్ప విషయమని ఈ పండగ ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని మీకు అదేవిధంగా మాకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో రఘుబాబు రత్నాపురం బలరాం నీలం రమేష్ రత్నాపురం శ్రీశైలం నీలం లక్ష్మీనారాయణ బండారి శంకర్ నీలం పెంటయ్య నీళ్ల మంజయ్య ముదిగొండ వెంకటేష్ సిరిపురం సత్యనారాయణ రత్నాపురం కృష్ణ ప్రవీణ్ మైలారం లింగం మైలారం శ్రీనివాస్ కొంచెం బాలు తునికి విజయ్ రత్నపురం నరసింహ మరియు బైండ్ల కుమారస్వామి ఒగ్గు పాండు రామకృష్ణ మరియు రజకులు మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు.

# తదుపరి వచ్చే సోమవారం నుండి యధావిధిగా జిల్లా స్థాయి ప్రజావాణి

## ప్రజలు ఈ సోమవారం సైతం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలోనే ఫిర్యాదులు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తదుపరి వచ్చే సోమవారం (8.7.2024) నుండి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదులు సమర్పించాలనుకొనే పిర్యాదుదారులు సంబంధిత మండలాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనే ఫిర్యాదులు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో గత సోమవారం మొదటిసారిగా మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టం చేసేందుకు ఈ వారం సైతం మండల స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే తదుపరి వచ్చే సోమవారం (8.7.2024) నుండి జిల్లా ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని ,ఆ ప్రజావాణిలోవిద్య, వైద్యం, అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదు లను ప్రజలు సమర్పించాల్సి ఉంటుందని, అలాగే మండల స్థాయిలో పిర్యాదులు సమర్పించి 15 రోజులైనా పరిష్కారం కానివి మాత్రమే జిల్లా స్థాయికి రావాలని, ఆయన పునరుద్ఘటించారు. భూములు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు మండల స్థాయిలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకోని ఫిర్యాదులను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు.

# గోవింద్ పెట్ గ్రామ ఎంపీటీసీకి సన్మానం

**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామ ఎంపిటిసి యాల్లా రాజ్ కుమార్, గ్రామానికి ఐదు సంవత్సరాలు సేవలందించినందుకు గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు ఎప్పుడు శాశ్వతం కావని ఐదు సంవత్సరాలలో నేను చేసిన పనులు గుర్తుంచుకుంటే చాలని అన్నారు.పదవిలో ఉన్నప్పుడు ఒకలాగా పదవి లేనప్పుడు ఒకలాగా ఉండనని గ్రామానికి నా అవసరం వస్తే తప్పకుండా వస్తానని గ్రామపంచాయతీ సిబ్బంది నన్ను సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డిప్యూటీ ఎమ్మార్వో హరీష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, గ్రామపంచాయతీ సెక్రటరీ సుకన్య, ఏఎన్ఎం విజయ, ప్రధాన ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, ఐకెపి సీసీలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

